తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 348 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, గురువారం మార్చి 27, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల
# నిషేధానికి సిట్

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేధం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య వివరాలు 2లో


# పంబన్ బ్రిడ్జికి త్వరలో మోడీ ప్రారంభోత్సవం




**చెన్నై,26(తెలుగు వెలుగు):** తమిళ నాడులోని సముద్ర తీరంలో ఉన్న చారిత్రక పంబన్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడం తో ఆ స్థానంలో అదే పేరుతో కొత్త పంబన్ బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్ తో ప్రజలను, ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విధానంలో భారత్‌తో నిర్మించి తొలి రైల్వే బ్రిడ్జి ఇదే కావడం విశేషం. వేగం, భద్రత, ఆవిష్కరణల కోసం రూపొందించిన బ్రిడ్జి ఇందంటూ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవ ల ఆ ఫోటోలను విడుదల చేశారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళ నాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జి కలుపుతుందని ఆయ న తెలిపారు. ఈ వంతన మధ్యలో భారీ ఓడలు వచ్చినప్పుడు తెరు చుకునేలా ప్రత్యే క గేట్లు కూడా ఏర్పాటు చేశారు. కాగా, కొత్త పంబన్ బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచి పోనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2019 నవంబర్‌లో శంకుస్థాపన చేశారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారంభమైంది. కోవిడ్ కారణంగా జాప్యం చోటచేసుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

**● స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు ● మీడియాతో విపక్షనేత రాహుల్**



**న్యూఢిల్లీ,26(తెలుగు వెలుగు):** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు వివరాలు 2లో



# భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

- ఇద్దరు మృతి..పలువురికి గాయాలు
- శిథిలాలు తొలగిస్తే.. మృతేల సంఖ్యపై స్పష్టత
- నాసిరకం నిర్మాణం కారణంగానే కూలిందన్న వాదన

**భద్రాద్రి కొత్తగూడెం,26(తెలుగు వెలుగు):** భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది. వివరాలు 2లో

## అసెంబ్లీలో వాడీవేడిగా
# మాటల యుద్ధం

- కేటీఆర్ వర్సెస్ భట్టి
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
- నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్



**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ వివరాలు 2లో



# తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

- శాంతిభద్రతల విషయంలో రాజీలేదు
- గత బిఆర్ఎస్ భుత్వం లాగా వ్యవహరించడం లేదు
- శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు వివరాలు 2లో

## రేషన్‌కార్డు దారులకు
# సన్నబియ్యం

- 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింపచేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్నబియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు వివరాలు 2లో

## అసెంబ్లీలో ప్రతిపక్షం
# గొంతు నొక్కస్తున్నారు

- సభా నిబంధనలకు విరుద్ధంగా సిఎం ప్రకటన
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు
- అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు



**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ వివరాలు 2లో

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడంలేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## ఉప్పల్ స్టేడియానికి ప్రత్యేక బస్సులు

**- క్రికెట్ లవర్స్‌కు ఆర్టీసి శుభవార్త**

**హైదరాబాద్,మార్చి26(తెలుగు వెలుగు):** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ప్రారంభమై.. మ్యాచ్‌లు ఉత్కంఠగా సాగుతున్న క్రమంలో ఉప్పల్ స్టేడియంలో కూడా పలు మ్యాచ్‌లు నడుస్తున్నాయి. ఇప్పటికే ఓ మ్యాచ్ పూర్తయ్యింది. మరిన్ని మ్యాచ్‌లు నడవబోతున్నాయి. ఈ క్రమంలో తమ అభిమాన జట్లకు సపోర్ట్ చేస్తూ.. ఫ్యాన్స్ స్టేడియంలో సందడి చేస్తున్నారు. అలా స్టేడియంకు వెళ్లే ఫ్యాన్స్ కోసం ఆర్టిసి శుభవార్త అందించింది. ఐపిఎల్‌కి వచ్చే ఫ్యాన్స్‌కి ఇబ్బందులు కలుగకుండా గ్రేటర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్‌కు ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేస్తున్నట్లు- ప్రకటించింది. గ్రేటర్ పరిధిలోని 24 డిపోల నుంచి 60 ప్రత్యేక బస్సులను ఆపరేట్ చేయనున్నారు. ఉప్పల్‌లో ఐపిఎల్ మ్యాచులు జరిగే తేదీల్లో అంటే మార్చి 27, ఏప్రిల్ 6, ఏప్రిల్ 12, ఏప్రిల్ 23, మే 5, మే10, మే 20, మే 21 తేదీల్లో ఈ బస్సులు అందుబాటు-లో ఉండనున్నాయి.

## అసెంబ్లీలో ఆసక్తిగా మారిన కూనంనేని వ్యాఖ్యలు

- **టూరిజంను అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సూచన**

**హైదరాబాద్,మార్చి26(తెలుగు వెలుగు):** తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలలో చర్చకు దారితీశాయి. ఆయన ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురించి చేసిన వ్యాఖ్యలు విపరీతంగా ఆకర్షించాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు.. 'ఏ ఇజం లేదు.. టూరిజమే ముఖ్యం' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలు అప్పట్లో కోపాన్ని కలిగించినప్పటికీ.. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే.. ఖర్చు లేనిది ఏదైనా ఉంది అంటే అది టూరిజమే అని అన్నారు. తెలంగాణలో పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని.. వాటిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి కూనంనేని సూచించారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి కూనంనేని మరిన్ని సూచనలు చేశారు. ఆయన ప్రతిపాదించిన వాటిలో నేలకొండపల్లి, పాపికొండలు, నాగార్జునసాగర్ వంటి ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలని.. ఈ ప్రాంతాలను పర్యాటక హబ్‌లుగా మార్చాలని కోరారు. తెలంగాణలో పర్యా టక రంగం పెరిగితే.. ఆర్థిక వృద్ధి కూడా పెరిగిపోతుందని ఆయన వివరించారు.



## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

(మొదటి పేజీ తరువాయి)

చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతు న్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతు న్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు.మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు.శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

## భూభారతిపై వాడీవేడి చర్చ

- **భూభారతి కాదు..భూహారతి అన్న పల్లా**
- **ధరణి పేరుతో బిఆర్ఎస్ దగా చేసింది**
- **అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం**
- **పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం**
- **వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్**



**హైదరాబాద్,26(తెలుగు వెలుగు):** తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు. వాళ్లకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని పొంగులేటి చెప్పారు. ధరణి పోర్టల్ పై ప్రజలు తీర్పు ఇచ్చారు.. మా సభ్యులే కాదు.. మీ వైపు ఉన్న సభ్యులు కూడా ఇబ్బంది పడ్డారు.. ధరణిలో ఏర్పడిన సమస్యలతో తమ భూముల సమస్యలు పరిష్కారం కోసం నా దగ్గరికి పలువురు ఎమ్మెల్యేలు వస్తున్నారు వెల్లడించారు. మేము వచ్చే ఎన్నికల్లో భూ భారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం.. బీఆర్ఎస్ ధరణి పేరుతో ఎన్నికలకు వెళ్తారా? అని ప్రశ్నించారు. మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు.. ధరణి తెచ్చి రూల్స్ అసలు ఫ్రేమ్ చేయలేదు.. మేము చట్టం తెచ్చి రూల్స్ సిద్ధం చేస్తున్నాం.. మీరు మాకు చెప్పడం ఎందుకు అని ప్రశ్నించారు. పేదలకు మేము ఇందిరమ్మ ఇండ్ల ఇస్తున్నాం.. వాళ్ళ మాదిరిగా మేము పార్టీల కార్యకర్తలు ఇవ్వం అని తెలిపారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇక, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ సర్పంచ్.. మీలాగా బీఆర్ఎస్ నాయకులను పెట్టలేదు.. సభను పదే పదే తప్పుదోవ పట్టిస్తున్నారు అని మంత్రి పొంగులేటి తీవ్రంగా మండిపడ్డారు.

## అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లా డాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్‌క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరుగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు-ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు.

## తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

(మొదటి పేజీ తరువాయి)




రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో చూపించామని అన్నారు. పోలీసుల పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్తేనే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించిన తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబం ధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉపయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మెట్రో సిటీలతో పోల్చితే.. మన ట్రాఫిక్ నియంత్రణ బాగుందని అన్నారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాలను మరింత పటిష్టం చేస్తున్నామని అన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
గురువారం, 27 మార్చి 2025




భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈరోజు రాత్రి. రథప్రతిష్ట. కార్యక్రమంలో పాల్గొన్న. ఈవో శశిధర్ గుప్తా. చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి . మరియు పాలకవర్గం. గ్రామ పురోహితులు. వేద పండితుల గ్రామ పెద్దలు. వంశపారంపర్య ధర్మకర్త. ఆధ్వర్యంలో. రథ ప్రతిష్ట. కార్యక్రమం అంగరంగ వైభవం గా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారిని తిలకించారు. భద్రకాళి సహిత వీరభద్ర స్వామి మహారాజకీ జై. రేపు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు. హోమ కార్యక్రమం. మరియు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి. కార్యక్రమం. లో. ధర్మకర్తలు తప్పకుండా హాజరు కాగలరు. భద్రకాళీ సమేత వీరభద్రేశ్వర స్వామినే నమఃభక్తులు అధిక సంఖ్యలో రాగలరు

## ఉపాధ్యాయునికి సన్మానం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండల పరిధిలోని నిజాంపూర్(కె) ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రు.రామకృష్ణ డాక్టరేట్ స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని, పాఠశాల అమ్మ ఆదర్శ పాటశాల చైర్మన్ ఎర్ర.మీనా ఆద్వర్యంలో పాటశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలసి రామకృష్ణ ను శాలువా,పూలదండలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు రామకృష్ణకు మిఠాయిలు తినిపించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రామకృష్ణ కు డాక్టరేట్ అవార్డులు రావటం మా గ్రామానికి గర్వ కారణం అన్నారు.ఉపాధ్యాయులు నవనీత సునీత మాట్లాడుతూ అందరూ ఉపాధ్యాయులు సమిష్టిగా కలిసి పని చేసినప్పుడు ఫలితాలు బాగా ఉంటాయన్నారు.రామకృష్ణ మాట్లాడుతూ గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు సహకారం ఉంటే ఆ గ్రామంలోని పాఠశాల ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.రామకృష్ణ గ్రామస్తులకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మీన, ఉపాధ్యాయులు నవనీత, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు

## వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్నా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 26:** నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల శేల్గిరా గ్రామ మాజీ సర్పంచ్ జగితే అంజయ్య ముదిరాజ్ గారి కుమారుడి వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో నర్సయ్య మాజీ సర్పంచ్. వెంకట్ రెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్. భూమా రెడ్డి. పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ .రాజు బి.జానీ పటేల్ .తదితరులు పాల్గొన్నారు



## మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి మంత్రి పదవి ఇవ్వాలి

**-మీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



ఎవరెవరికి ఏ శాఖ కేటాయించాలనే విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అవుతుందని.. అసెంబ్లీలో కొంతమంది మీడియా మిత్రులు ఎవరెవరికి మంత్రి పదవులు వస్తాయి, శాఖల కేటాయింపు ఎలా ఉంటుందని విషయంలో చిట్ చాట్ చేసిన సందర్భంలో చెప్పడం జరిగింది. మా కార్యకర్తలు, అభిమానులు నాకు హోం శాఖ మంత్రి అయితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారని, అంతేతప్ప నాకు హోం శాఖ ఇవ్వాలి, హోం మంత్రి అయితేనే బాగుంటుంది అనే విషయాలు మీడియా మిత్రుల వద్ద చర్చకు రాలేదు.. మంత్రి పదవులు ఇచ్చే విషయంలో శాఖల కేటాయింపు విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్... అధిష్టానం నన్ను గుర్తించి మంత్రివర్గంలో చోటు కల్పించి ఏ శాఖ అప్పగించినా బాధ్యతాయుతంగా పనిచేసి ఇటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడానికి, అటు ప్రభుత్వానికి మంచి పేరు తేవడానికి అహర్నిశలు పాటుపడుతూనే ఉంటా..

## అయ్యప్ప స్వామికి అత్యంత పవిత్రమైన ఆలయం

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్
- శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులు పొందిన అంజన్న





**షాద్ నగర్:** స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో నూతనంగా పున ప్రారంభించిన మహిమాన్వితం గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కేరళ శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులు పొందిన అంజన్న భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. బుధవారం అంగరంగ వైభవంగా నందిగామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి యాదవా చారి ఈటా గణేష్ జిల్లెల్ల వెంకట్రెడ్డి శ్రవణ్ పట్వారి బాతుక లక్ష్మయ్య తదితరులు మాజీ ఎమ్మెల్యే అంజన్న వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం శబరిమల ప్రధాన తాంత్రి కంఠారు రాజీవారు ఆశీస్సులను మాజీ ఎమ్మెల్యే అంజన్న అందుకున్నారు. అయ్యప్ప భక్త సమాజం ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్ది నేడు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అంజన్న పేర్కొన్నారు. అయ్యప్ప భక్తులకు ఇది ఒక వరమని ఆయన తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారిని విధుల నుండి తొలగింపు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఇద్దరు వైద్యులకు షోకాజు నోటీసులు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఒకరిని విధుల నుండి తొలగిస్తూ, మరో ఇద్దరు వైద్యాధికారులకు షోకాస్ నోటీసులుఅందించాలని, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , జిల్లా వైద్యధికారిణి ని ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలో మాతా శిశు మరణాలు, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో



గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అజ్మనాజ్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను ప్రైవేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలడంతో డాక్టర్ అజ్మనాజ్ ను విధులను తొలగించాలని డిఎం అండ్ హెచ్ ఓ గాయత్రి దేవి కి ఆదేశించారు. దౌల్తాబాద్ ,మల్చల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇద్దరు డాక్టర్లకు షోకాజు నోటీసులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023 -24 సంవత్సరం పోల్చితే 2024-25 సంవత్సరంలో మాతా శిశు మరణాలు 50% తగ్గినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే లో రిస్కు కేసులు ఏరియా ఆసుపత్రిలో వైద్యం అందించేలా చూడాలన్నారు. హై రిస్కు కేసులో రెఫర్ చేస్తున్నప్పుడు డాక్టర్లు సమన్వయంతో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు క్రమం తప్పకుండా గర్భిణులను పరిశీలించి వారికి సూచనలు సలహాలు, పౌష్టికాహారం, మందులు వాడేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా చూడడంతో పాటు మందులు వాడేలా పౌష్టికాహారం తీసుకునేలా చూస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయి అన్నారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి గాయత్రి దేవి, జిజిహెచ్ సూపర్డెంట్ అనిల్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ శక్తి పథకం ఓసీలకు వర్తింప చేయండి: బి మాధవరెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:** రాజీవ్ యువ వికాస్ పథకం కింద నిరుద్యోగ యువతకి స్వయం ఉపాధి వ్యాపార కోసం వడ్డీ లేని రుణాలు ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వం దీనికి అరువ్వలు %ర, ౦ఎ%, బీసీ, మైనారిటీ వర్గాలకి ఇస్తున్నారు ఇందులో %ాజ% వర్గాలకి ఇది వర్తించుడం లేదు అని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకవెల్లాలని ఈరోజు 24-03-25 నాడు రెడ్డి జాగృతి ముక్యులు వెల్లడం జరిగింది ఈ సందర్భంలో ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి ని సంప్రదించడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు అలాగే రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని వారి ఛాంబర్లో కలవడం వారికి క్షుణ్ణంగా వివరించడం వారు సమాధానం ఇస్తూ అసెంబ్లీ అయిపోగానే ఒక %+.ా% ఇస్తూ ఇంప్లిమెంట్ చేస్తాము అలాగే స్కీం యొక్క డేట్ ని అవసరం అయితే పొడిగిస్తాము అని స్పష్టంమైన హామీ ఇచ్చారు అలాగే బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారికి కూడ లెటర్ ఇచ్చి వివరించడం జరిగింది వారు కూడా అసెంబ్లీ లో మాట్లాడతాను అని చెప్పారు అలాగే సంబంధిత శాసనసభ్యులను కూడా కలవడం వారికి కూడా పరిస్థితిని వివరించడం చేసాము ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టె%శీ%గారి మాధవరెడ్డి, నీరుడుద యాకర్ రెడ్డి రెడ్డిజాగృతి సహా వ్యవస్థాపకుడు అలాగే మెండు శ్రీకాంత్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు


## ఘనంగా ధూపదీప నైవేద్య అర్చక సంఘం సంగారెడ్డి జిల్లా ప్రమాణస్వీకారం మహోత్సవం..



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ధూప దీప నైవేద్య సంఘం నూతన కార్యవర్గం.. ప్రమాణస్వీకారం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ గారి చేతుల మీదుగా సంగారెడ్డిలో జరిగింది.. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అర్చకులు అందరూ పాల్గొని జిల్లా మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. జిల్లా అధ్యక్షులుగా మడుపతి అడివయ్యస్వామి, ప్రధానకార్యదర్శిగా రాజశేఖర్ శర్మ, కోశాధికారిగా శంభుప్రసాద్ స్వామి .. ఉపాధ్యక్షులుగా మఠం చంద్రశేఖర్ స్వామి, సంగయ్య స్వామి, సహాయ కార్యదర్శులుగా గోవిందా చారి, రమేష్ స్వామి సంయుక్త కార్యదర్శులుగా రవీందర్ స్వామి మడివల్లయ్య స్వామి , రాజు స్వామి, సంగమేశ్వర్, ప్రచార కార్యదర్శిగా అయ్యగారి వెంకటేశం, అధికార ప్రతినిధిగా సంతోష్ స్వామి, సిద్దు స్వామి, గౌరవ సలహాదారులుగా భద్రయ్య స్వామి, పండరిస్వామి, మహేశ్ స్వామి, అడివయ్యస్వామి, చంద్రశేఖర్ స్వామి, రామశర్మ,ప్రమాణస్వీకారం చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్నాథ్ శర్మ, దుర్గాప్రసాద్, రాష్ట్ర సహకార దర్శి మహేష్ స్వామి.. జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ అధ్యక్షులు మధు శేఖర్ గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం పటిష్టంగా ఉంటూ ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు... తదుపరి జిల్లానూతన కార్యవర్గము మరియు రాష్ట్ర కార్యవర్గము సంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గారిని కలిసి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది.

## రామోజీ ఫిలిం సిటీలో పేదలకు కేటాయించిన భూములను వెంటనే పేదలకు ఇవ్వాలి

- భూ పోరాటం నిర్వహించిన పేదలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండించండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్



**ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్ పల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 189, 203 లో 577 మందికి ఇండ్ల పట్టాలు పేదలకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ భూములను రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం కబ్జా చేసింది. పేదలకు మరొక చోట భూములు కేటాయిస్తానని నమ్మించి మోసం చేసింది. అనేక సంవత్సరాలు వేచి చూసిన పేదలు తమకు కేటాయించిన భూముల మీదకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. పేదలను అడ్డుకోవడమే కాకుండా లాటి ఛార్జ్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. పేదలకు న్యాయం చేయాలని పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం. పార్టీ నాయకులను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. పేదల భూములను కబ్జా చేసిన వారిని వదిలేసి పేదలకు కేటాయించిన భూమిని పేదలకే ఇవ్వాలని పోరాటం నిర్వహిస్తున్న %జూవీ% రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారిని, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య గారిని మరియు ఇతర నాయకులను గాయపరిచి అరెస్టు చేయడం సిగ్గుచేటు. ఇప్పటికైనా ప్రభుత్వం, రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నది. మా భూములు మాకు దక్కుతాయని అనేక ఆశలతో ఉన్న పేదలకు ప్రభుత్వం వెంటనే పొజిషన్ చూపించాలని కోరుతున్నాం. రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం పేదలకు ఇచ్చిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేసి పేదలకున్న భయాందోళనలను తొలగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ పక్షన డిమాండ్ చేస్తున్నాం అరెస్టు చేసిన సీపీఎం నాయకత్వాన్ని మరియు పేదలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.


## నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వోకి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 26:** పిట్లం మండలంలో నూతనంగా బదిలీపై విచ్చేసిన ఎమ్మార్వో రాజాగోడ్ గారిని బుధవారం రోజున శాలువాతో సన్మానించిన జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నల్లాల వినయ్ కుమార్ మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు మహేందర్.కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాండ్ల నవీన్ . సొసైటీ క్లర్క్ అటెండర్ అయినటువంటి ప్రవీణ్ తదితరులు నూతన ఎమ్మార్వో రాజా గౌడ్ గారికి గారికి పుష్ప గుచ్చము ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది.

# అన్ని జన్మలలోకి మానవ జన్మ ఉత్తమమైనది

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- నందిగామ అయ్యప్ప స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవం
- ఈ సృష్టిలో అయ్యప్ప స్వామి దీక్షాశక్తి చాలా గొప్పది
- అయ్యప్ప భక్తుల ఐక్యతా శక్తికి ప్రతీక ఆలయ నిర్మాణం


**షాద్ నగర్:** అన్ని జన్మలలోకి మానవ జన్మ ఉత్తమమైనదనీ, అదేవిధంగా సృష్టిలో అయ్యప్ప స్వామి భక్తుల భక్తి కూడా ఎంతో శక్తివంతమైనదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ శివారులో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. కేరళ శబరిమల ఆలయ ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ కంఠారు రాజు వారి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరగడం ఎంతో శుభ సూచకమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దేవాలయాన్ని కనివిని ఎరుగని రీతిలో నిర్మించడం ఆధ్యాత్మిక వైభవానికి చిహ్నం అని అన్నారు. అయ్యప్ప భక్తులు ఎన్నో కఠిన నియమాలు ఉపవాసాలతో స్వామిని స్మరించి లోక కళ్యాణం కోసం పడే తపన దీక్షలు ఎంతో గొప్ప వని అన్నారు. మానవ జన్మ అత్యుత్తమమైనదని ఈ సృష్టిలోని 84 లక్షల జీవరాశులలో ఏ జీవరాశికి లేనిది మానవునికి మాత్రమే ఉన్నది జ్ఞానం మాత్రమేనని ఆయన అన్నారు. అన్ని జీవరాశులలో ఆత్మ ఒక్కటే ఐనప్పటికి మానవ శరీరానికి మాత్రమే ఆలోచన జ్ఞానం ఉందన్నారు. ఆలోచన వేరు ఆలోచన జ్ఞానం వేరని సృష్టిలో ప్రతి జీవి ఆలోచిస్తుంది కాని వాటి ఆలోచనలకు పరిమితి ఉందని మనో జన్మకు పరిమితి లేదని ఆ ఆలోచన ఆధ్యాత్మికం వైపు నడిపిస్తే సమాజం సుఖశాంతులతో వర్ధిల్లుతుందని అన్నారు. ఈ ప్రపంచంలో అయ్యప్ప స్వామి భక్తుల ఐక్యత శక్తికి ఏది సాటి రాదని అన్నారు. అయ్యప్ప భక్తులు ఐక్యతతో ఇంత పెద్ద దేవాలయాన్ని ఈ ప్రాంతంలో నిర్మించడం అభినందనీయమని భక్తులను అభినందించారు. ఆలయ నిర్మాణానికి భక్తులు విరాళాల రూపంలో ఒక రూపాయి నుండి ఒక కోటి దాకా ఇచ్చినవారు ఉన్నారని అందరికీ పేరుపేరునా తన తరఫున నియోజకవర్గం ప్రజల తరఫున ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానించారు. స్వామి ఆశీర్వచనాలు అదేవిధంగా తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కేంద్రం పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పెంజర్ల శేఖర్ రెడ్డి, ఉమ్మడి మండలాల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ యాదవ్, హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, నర్సప్ప గూడ కృష్ణ, చంద్రకాంత్, తులసి రామ్, షాద్ నగర్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పౌష్టికాహారంతో క్షయ వ్యాధి నివారణ: సూపరింటెండెంట్ డాక్టర్ రామ గుర్రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పోషకాహారం తీసుకోవడం ద్వారా టిబి వ్యాధి నివారించవచ్చని అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి అన్నారు.బుధవారం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో జాతీయ క్షయ నివారణ కార్యక్రమంలో భాగంగా రీచ్ ఆధ్వర్యంలో టిబి రోగులకు అదనపు పోషకాహారం కిట్లు పంపిణీ చేశారు.ఐదుగురు టిబి రోగులకు హిందూస్థాన్ యునీలీవర్ ఆర్థిక సహాయంతో పౌష్టికాహారం అందించడం జరిగిందని రీచ్ తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి జెవిజిఎన్ వర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎస్ ఆర్ఎంఓ డాక్టర్ పద్మశ్రీ, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ తరుణ్, ఎన్టిఇపి సూపర్వైజర్ బి మహేష్ బాబు, ఎల్ టి బాల,వి అనుప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు నిరందించాల్సిన బాధ్యత మీదే...

**ఆళ్ళగడ్డ ప్రతినిధి :** కేసీ కెనాల్ పరివాహక ప్రాంత రైతుల పంట పొలాలకు నీరందించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేపై ఉందని వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్వగృహంలో బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కేసీ కెనాల్ 16 వ లాకు కింద పంట సాగుచేసిన రైతులు పంటలకు నీరు రాకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారన్నారు, ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అసెంబ్లీ సమావేశాల అనంతరం ఆళ్లగడ్డకు వచ్చారని ఈ సందర్భంగా ఆమె కెసి కెనాల్ ను పరిశీలించి రైతులకు కేసీ కెనాల్ నీరు రాకుండా ఉంటే వైసిపి నాయకులు ఏమి చేస్తున్నారు అని చెప్పడం సమంజసం కాదన్నారు. 16వ లాకు కింద కేసికి నీళ్లు ఎక్కడ వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వము అధికారంలో ఉన్న మీరే రైతులకు భరోసా కల్పించాలన్నారు. అసెంబ్లీలో శిల్పా వెంచర్ గురించి మాట్లాడిన ఎమ్మెల్యే ఆళ్లగడ్డ నియోజకవర్గ సమస్యల గురించి మాట్లాడింటే బాగుండేదన్నారు. శిల్పా వెంచర్ లేఅవుట్ వేసి ప్రజలకు అమ్ముకున్నారని ప్రజలు ప్రస్తుతం అక్కడ నివాసం ఉంటున్నారని గమనించాలన్నారు. కేసీ కెనాల్ రైతాంగానికి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు తల్లికి వందనం, రైతు భరోసా,మహిళలకు ఉచిత బస్సు తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి


- కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు ఇన్చార్జ్ మఠం వీరన్న స్వామి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ యువకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస్ పథకం అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సదాశివపేట 9వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి మఠం వీరన్న స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు ఇవ్వడం జరిగిందని, అవన్నీ తూచా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని, ప్రజలు అపోహలకు గురి కావద్దన్నారు. నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన రాజయోగం వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నాలుగు లక్షల వరకు రుణ సహాయం చేసి అందులో 60% నుండి 8 శాతం సబ్సిడీ లభిస్తుందని, ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్లతో ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతుందని ఇట్టి పథకానికి నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరి తేదీ ఏప్రిల్ 5 అని దీనికి కావలసిన పత్రాలు ఆధార కార్డు, కులం, ఆదయ దృవపత్రం, తెల్ల రేషన్ కార్డు, పాస్ ఫోటో ఫోన్ నెంబర్ దరఖాస్తు పత్రాలతో అప్లై చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణం చారిత్రాత్మకం

- కొత్తూరు మాజీ ఎంపీపీ "పిన్నింటి మధుసూదన్ రెడ్డి"
- కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించిన "పిన్నింటి"





**షాద్ నగర్:** నియోజకవర్గ చరిత్రలో అత్యద్భుతంగా నిర్మించిన నందిగామ అయ్యప్పస్వామి ఆలయం చారిత్రాత్మకమని కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం నందిగామ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్ట ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి హరిత తదితరు కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి తన వంతు సహకారంగా 5 లక్షల రూపాయలకు పైగా నిన్ననే విరాళం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం పిన్నింటి మధుసూదన్ రెడ్డి హరిత దంపతులను అయ్యప్ప భక్త సమాజం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం చేస్తున్నందుకు గర్వంగా ఉందని మధుసూదన్ రెడ్డి తెలిపారు. అయ్యప్ప ఆలయం చారిత్రాత్మక కట్టడం అని ఇక్కడి ప్రాంతంలో ఇంత పెద్ద అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించడం ఆషామాసి విషయం కాదని భక్తులు పట్టుదల కృషితో శ్రమించి ప్రతి పైసా భక్తితో కూడగట్టి స్వామివారి ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయం అని అభినందించారు. అయ్యప్ప భక్తులు నియమనిష్టలతో స్వామిని కొలుస్తూ నిర్మించిన ఈ ఆలయం చిరకాలం పదిలంగా ఉంటుందని ఈ చరిత్ర ఎన్నటికీ మర్చిపోని ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుబంధమని ఆయన కొనియాడారు. ఈ ఆలయ నిర్మాణంలో తన కుటుంబం పాత్ర కూడా ఆర్థికంగా ఉండడం తన పూర్వజన్మ సుకృతం అని పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అంతే ఊరుకునేదే లేదు: సిపిఐఎం కార్యదర్శి జాన్ వెస్లీ

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఐక్య కార్యాచరణ కమిటీ బృందం







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు,తాము చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలియజేసి భూములను రక్షించేందుకు సహాకారం అందించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కా: జాన్ వెస్లీని విద్యార్థులు కోరారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ యూనివర్శిటీ చెందిన కంచె భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం మరియు వృక్షజాలం నశించి, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఇప్పటికీ యూనివర్శిటీ భూములను యూనివర్శిటీకి చెందినవిగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్స్ చేయించలేదని వారికి చెందిన భూములను వారికే అప్పజెప్పాలని కోరారు. నాడు చంద్రబాబు ప్రభుత్వం భారత్ స్పోర్ట్స్ సంస్థకు కేటాయించిన ఈ 400 ఎకరాలు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని కానీ నేడు అదే కాంగ్రెస్ మళ్ళీ విక్రయించాలని చూస్తోందని అన్నారు. యూనివర్శిటీలో విక్రయాలు చేయడం లేదని అసెంబ్లీలో మంత్ర శ్రీధర్ బాబు ప్రకటన చేసిన అక్కడ విక్రయించాలనుకుంటున్న భూములకు కనెక్ట్ చేస్తూ టెండర్లు పిలిచి రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే నిర్మాణాలు నిలుపుదల చేయాలని అన్నారు. విద్యార్థులు పోరాటానికి తమ మద్దతు ఉంటుందని అఖిల భారత స్థాయిలో తమ పార్టీ ఎం.పి.లతో కేంద్ర మంత్రులు దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్తామని తెలిపారు.విద్యార్థులు వెనక్కి తిరిగి చూడకుండా తమ పోరాటాన్ని భవిష్యత్ తరాలకు ఈ భూములు దక్కేందుకు పోరాటాని కొనసాగించాలని అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ తమ ఆందోళనను దేశంలోని అన్ని యూనివర్సిటీలకు విస్తరిస్తామని, హైదరాబాద

# జొన్నల కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి: మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 26:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో జొన్న పంటను మార్కెట్లోకి తీసుకువస్తున్నారు. అపంటను కొనుగోలు చేయడానికి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని నారాయణ ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వక నీటి సమస్య వల్ల జొన్నలు ఎండిపోయి దిగుబడి లేకపోవడంతో రైతులు నష్టపోయారని తెలిపారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ మార్చి 26:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణానికి చెందిన మహేష్ గారి వివాహము మనూర్ ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగగా మరియు బాలాగౌడ్ గారి కూతురి వివాహం ఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈట్టి కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు వారి కూతురు శ్రేయ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచులు వెంకటేశం, సిద్దు, సురేష్, నాయకులు మాన్నన్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# ఈ నెల 28వ తేదీన 'మీ సమస్య - మా పరిష్కారం' కార్యక్రమం

- ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు

కొత్త కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు ప్రతినిధి :** కర్నూలు నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈనెల 28వ తేదీన 'మీ సమస్య - మా పరిష్కారం' అనే కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నారు. కర్నూలు నియోజకవర్గానికి చెందిన ప్రజలందరూ 'మీ సమస్య - మా పరిష్కారం' కార్యక్రమానికి వచ్చి సమస్యలు తెలియజేయవచ్చని మంత్రి టీజీ భరత్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి కార్యాలయంలోని శ్రీ ఆర్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున కర్నూలు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం ప్రకటనలో కోరింది.



# డీలిమిటేషన్‌పై ఏపీ రాజకీయ పార్టీలు కేంద్రాన్ని ప్రశ్నించలేవా?

"మౌనంగా ఉండటం, అసత్యం మాట్లాడటం కంటే చాలా ప్రమాదకరం" అంటారు బెంజమిన్ ఫ్రాంక్లిన్. "సమయం వచ్చినప్పుడు మాట్లాడటం నేరం కాదు, మాట్లాడకుండా ఉండటం నేరం" అంటారు జయప్రకాష్ నారాయణ్. వీళ్లిద్దరూ ప్రజాహక్కుల కోసం పోరాడిన వారే. ఇద్దరూ రాజ్యాంగ నిపుణులే. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ప్రముఖ రాజకీయ పార్టీల పరిస్థితి ఇలాగే ఉందా అంటే నిజమే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. 2026 నుంచి దేశవ్యాప్తంగా పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీల వైఖరి చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ), జనసేన పార్టీలు ఈ విషయంపై స్పష్టమైన వైఖరి ప్రకటించకపోవడం గోడమీద పిల్లి వాటాన్ని తెలియజేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. **ఇంతకీ డీలిమిటేషన్ అంటే ఏంటి?** డీలిమిటేషన్ అనేది నియోజకవర్గాల సంఖ్యను లేదా పరిమాణాన్ని జనాభా ఆధారంగా పునర్విభజించే ప్రక్రియ. ఇది రాజ్యాంగబద్ధ సంస్థ అయిన డీలిమిటేషన్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతుంది. 2026 తరువాత పార్లమెంటు సీట్ల సంఖ్య పెరుగుతుందని అంచనా. అలా పెరిగితే ఉత్తరాది సీట్లు పెరిగి దక్షిణ రాష్ట్రాలలో తగ్గుతాయనే వాదన ప్రబలంగా వినిపిస్తోంది. దీనిపై తమిళనాడు, కేరళ, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే గళమెత్తాయి. ఆంధ్రప్రదేశ్ లోని అధికార టీడీపీ కూటమి మాత్రమే వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది. **కేంద్రానికి పోతున్న పన్నులు ఎన్నీ?** డీలిమిటేషన్ తో చాలా అంశాలు ముడిపడి ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన సీట్లు పంచినట్టే వనరులనూ పంచుతారు. 15వ ఆర్థిక కమిషన్ సిఫార్సుల ఆధారంగా, రాష్ట్రాలకు కేంద్రం పన్నులలో వాటాను తిరిగి పంపుతుంది. ఇది అన్ని రాష్ట్రాలకు సమానంగా ఉండదు. జనాభా, అభివృద్ధి స్థాయి, భూభాగం, పేదరికం వంటి అంశాల ఆధారంగా మారుతుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రానికి పోతున్న పన్నులు (Income Tax, GST, Excise, Customs, etc.) కంటే తిరిగి వచ్చేవి తక్కువగా ఉన్నాయి. 2022-23 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రానికి సుమారు ?1.10 లక్షల కోట్లు పన్నుల రూపంలో కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి వచ్చింది కేవలం 48 వేల కోట్లు. అంటే రూపాయి కడితే తిరిగి ఇచ్చింది రమారమి 48 పైసలు. ఆర్థిక లెక్కల్లో ఏపీకి తగ్గిన నష్టం ?60,000 కోట్లు. దీన్ని "ఫిస్కల్ ఫెడరలిజం"లో అసమతుల్యతకు నిదర్శనంగా చాలా రాష్ట్రాలు పేర్కొంటున్నాయి. 2024 అక్టోబర్‌లో, కేంద్రం మొత్తం రూ.1,78,173 కోట్ల పన్నుల వాటాను 28 రాష్ట్రాలకు విడుదల చేసింది. ఈ కేటాయింపుల్ని చూస్తే ఆంధ్రప్రదేశ్ కి జరుగుతున్న అన్యాయమేమిటో తెలుస్తుంది. ఉత్తర ప్రదేశ్ కి రూ.31,962 కోట్లు?, బీహార్ కి రూ.17,921 కోట్లు?, మధ్యప్రదేశ్ కి రూ.13,987 కోట్లు, పశ్చిమ బెంగాల్ కి రూ.13,404 కోట్లు?, మహారాష్ట్ర: రూ.11,255 కోట్లు? కేటాయిస్తే ఆంధ్రప్రదేశ్ కి మాత్రం కేవలం 7,211 కోట్లు వచ్చాయంటే పరిస్థితి ఏమిటో అర్థమవుతుంది. **ఇక లోక్ సభ సీట్లు తగ్గవనే వాదన...** పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం (Representation in Lok Sabha) ఇప్పుడున్నట్టే ఉంటుందని, తగ్గదని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దక్షిణాదికి ఏదో ఒక రూపంలో మినహాయింపు ఇచ్చినా ఉత్తరాది రాష్ట్రాలలో సీట్లు పెరిగితే తమ పరిస్థితి ఏమిటన్నది ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ప్రశ్న.ప్రస్తుతం లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉన్నాయి. అందులో దక్షిణాది ఐదు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక)కు కలిపి ఉన్న సీట్లు 129. తమిళనాడు 39, ఆంధ్రప్రదేశ్ 25, కర్ణాటక 28,తెలంగాణ 17, కేరళ 20. మొత్తం 129 సీట్లు. పుదుచ్చేరి ఒక సీటు. ఇది కేంద్ర పాలిత ప్రాంతం. అంటే దక్షిణాది రాష్ట్రాల మొత్తం శాతం 23.7% లేదా 24 శాతం




మాత్రమే.అదే ఉత్తరాదిలోని నాలుగు ప్రధాన రాష్ట్రాలు- ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్. ఈ నాలుగు రాష్ట్రాలలో ఏ పార్టీ మెజారిటీ సీట్లు సాధిస్తే ఆ పార్టీయే అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాలతో నిమిత్తం లేకుండానే ఏ పార్టీ అయినా కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశం ఉందని మాజీ పార్లమెంటు సభ్యుడు ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. పన్నులు కట్టడంలో దక్షిణాది రాష్ట్రాలు ముందుండీ సీట్లలో వెనకబడితే తీవ్రనష్టం వాటిల్లుతుందని కూడా ఉండవల్లి చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి కేంద్రానికి చెల్లించే పన్నుల వాటా (tax contribution) 35-40% వరకు ఉంటోంది. తిరిగి తెచ్చుకునేది తక్కువ ఉంటోంది. ఇప్పుడే ఇలా ఉంటే డీలిమిటేషన్ తరువాత, లోక్‌సభ సీట్లు జనాభా ఆధారంగా పెరిగితే, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం మరింత తగ్గే ప్రమాదం ఉంది.అందుకే దక్షిణాది రాష్ట్రాలలో "మేము ఎక్కువ సంపాదించి, తక్కువ స్థాయిలో ప్రాతినిధ్యం పొందుతున్నాం" అనే అభిప్రాయం బలపడుతోంది. **దక్షిణ రాష్ట్రాల వాదన ఏమిటంటే..** "మేము కుటుంబ నియంత్రణను పాటించి జనాభా పెరుగుదలను తగ్గించాం. కానీ ఇప్పుడు అదే మాకు శిక్షలా మారుతోంది" అని, పన్నులు ఎక్కువగా చెల్లిస్తున్నా, జనాభా తక్కువగా ఉండటంతో తిరిగి వచ్చే వాటా తక్కువగా ఉందని వాదిస్తున్నాయి. **Fiscal Imbalance అంటే ఏమిటి?** ఇది ఒక రాష్ట్రం జాతీయ స్థాయి ఆదాయంతో (per capita income) ఎంత వెనుక ఉందో చూపించే ప్రమాణం. వెనుకబడిన రాష్ట్రాలకు ఎక్కువ నిధులు ఇవ్వడానికి ఈ ప్రమాణాన్ని ఉపయోగిస్తారు. ఇది తాత్వికంగా న్యాయమైనదే. ఎందుకంటే అభివృద్ధి చెందని ప్రాంతాలకు నిధులు అవసరం. కానీ పన్నులు చెల్లిస్తున్నరాష్ట్రాలను శిక్షించి కాదు కదా అని తమిళనాడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులు నిలదీశారు. "మేము అభివృద్ధి సాధించాం. మంచి పాలనతో ఆదాయాన్ని పెంచాం. ఇప్పుడు దానికి శిక్షగా, మాకు తక్కువ పంపకం చేస్తారా, ఇది న్యాయమేనా" అని ప్రశ్నించారు.ఇక్కడే ప్రధాన సమస్య ఉంది. పన్నుల పంపకంలో ఏ రాష్ట్రం ఎంత పన్ను చెల్లిస్తోందనే దాన్ని ప్రామాణికంగా పరిగణించరు. అంటే, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు కేంద్రానికి ఎక్కువ టాక్స్ ఇవ్వొచ్చు. కానీ పంపకంలో "తక్కువ ఆదాయం", "ఎక్కువ జనాభా" ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ వాటా పోతుంది. అసమతుల్యతను రూపుమాపడం అనే పేరిట ఈ సూత్రాన్ని పాటిస్తున్నారు. దీన్ని చాలా మంది "ఫిస్కల్ అసమతుల్యత" (Fiscal Imbalance) అని అభివర్ణిస్తున్నారు.జనాభా ఆధారంగా పంపకం చేయడం ఒక క్రైటీరియా కావచ్చు, కానీ ఏకైక ప్రమాణంగా ఉండకూడదు. రాష్ట్రం ఎంత ఆదాయం జెనరేట్ చేస్తుందో, ఎంత పన్ను చెల్లిస్తుందో కూడా పరిగణనలోకి తీసుకోవాలి. లేకపోతే, అభివృద్ధి చేసిన రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.ఈ సమస్యే ప్రస్తుతం డీలిమిటేషన్ విషయంలోనూ ప్రతిఫలిస్తోంది. ప్రాతినిధ్యాన్ని కూడా జనాభా ఆధారంగా పెంచే ప్రణాళికకి వ్యతిరేకత ఎందుకు వస్తుందంటే ఇదే కారణం. **ఏ పార్టీ ఏం చెబుతోంది? టీడీపీ:** ప్రస్తుతం బీజేపీతో పొత్తు ఉన్న టీడీపీ, ఈ అంశంపై మౌనం పాటించింది. అయితే, ఈ మధ్య పార్టీలోని కొందరు నేతలు మాత్రం "రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటే డీలిమిటేషన్ విధానాన్ని వ్యతిరేకించాలి" అంటూ అక్కడక్కడా గళం విప్పుతున్నారు. చంద్రబాబు నాయుడి నుంచి మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అదంతా ఊహాజనితమే అని ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. **వైసీపీ:** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ కేంద్రంతో స్నేహపూరితంగా ఉంటోంది. ఈమధ్య ఆపార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఓ 15 అంశాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూడు పేజీల లేఖ రాశారు. అందులో జనాంతిక విషయాలు ఉన్నయే తప్ప రాష్ట్రానికి అన్యాయం జరిగితే సహించబోమనే హెచ్చరిక లేదు. రాష్ట్ర ప్రయోజనాలకన్నా, కేంద్రం అనుసరించే విధానాలకే ఈ పార్టీ ఎక్కువ మద్దతు ఇస్తోందన్న విమర్శ ఉండనే ఉంది. ఇప్పటివరకు డీలిమిటేషన్‌పై వైసీపీ నుండి ఎలాంటి అధికారిక వ్యతిరేకత వ్యక్తం కాకపోవడాన్ని రాజకీయ పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. **జనసేన:** పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీ బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమిలో భాగస్వామి. రాష్ట్రానికి అన్యాయం జరిగితే చూస్తూ ఉంటామా అని ఎదురు ప్రశ్న వేస్తోందే తప్ప "రాష్ట్ర హక్కుల పరిరక్షణకు ముందుంటామని" మాత్రం చెప్పడం లేదు. పవన్ కల్యాణ్ తాజాగా "నియోజకవర్గాల పునర్విభజనతో పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గదని తాను దృఢంగా నమ్ముతున్నా" అని ప్రకటించారు. డీలిమిటేషన్ వంటి కీలక అంశంలో స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. **మరి ఏమి చేయాలి?** ఈ మూడు పార్టీలు డీలిమిటేషన్‌పై ఒక స్పష్టమైన అభిప్రాయాన్ని బహిరంగంగా ప్రకటించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రానికి అన్యాయం జరిగేలా ఏ విధమైన డీలిమిటేషన్ నైతికంగా సరైంది కాదు. పార్టీల నాయకత్వం అండగా ఉండాలని ప్రజలు కోరుకుంటారు. ఇప్పటికే రాష్ట్రానికి ఇస్తామన్న ప్రత్యేక హోదా పోయింది. ఇంకా కొన్ని కేంద్ర సంస్థల జాడలేదు. రాష్ట్రం ఇప్పటికే కనీసం ఓ తరం వెనక్కిపోయింది. ఇప్పుడు లోక్ సభ సీట్లు కూడా పోతే రాష్ట్ర భవిష్యత్ ఏమిటని ప్రశ్నించారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ. ఇప్పటి వరకు ఈ అంశంపై మూడు ప్రధాన రాజకీయ పార్టీలు స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు రామకృష్ణ. **స్టాలిన్ పెట్టిన మీటింగ్ కి మొహం చాటేసిన పార్టీలు** డీలిమిటేషన్ పై తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల చెన్నైలో ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి ఆహ్వానాలు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రధాన రాజకీయ పార్టీల నేతలు గైర్హాజరు అయ్యారు. దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఈ భేటీ జరిగింది. **ఇది నిర్లక్ష్యమా? లేక వ్యూహాత్మక మౌనమా?** ఈ మూడు పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో వైరం పెంచుకోవాలని అనుకోవడం లేదు. అన్యాయం జరుగుతుందనే భయం ప్రజల్లో నెలకొని ఉన్నప్పుడు కూడ సైలెంట్ గా ఉండడం ఏమిటీ అని ప్రశ్నించారు పౌరహక్కుల సంఘం నాయకుడు ఎం.శేషగిరిరావు. స్టాలిన్ చేసిందో మంచి ప్రయత్నమని, ప్రజల భావోద్వేగాలను గమనంలోకి తీసుకోవాల్సిన సమయంలో తీసుకోకపోతే ఆ తర్వాత చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టు ఉంటుందని శేషగిరి అభిప్రాయపడ్డారు. మొత్తం మీద ఈ మూడు రాజకీయ పార్టీలు కేంద్రంలోని బీజేపీ వైఖరిని ప్రశ్నించేందుకు వెనకాడుతున్నాయనేది బహిరంగ సత్యమే. ముఖ్యంగా టీడీపీ, జనసేన పార్టీలు పరోక్షంగా వాదనలు వినిపిస్తున్నా, బహిరంగంగా వాటిని వ్యక్తీకరించడంలో జంకుతున్నాయి. స్టాలిన్ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ పార్టీల నేతలు వెళ్లకపోవడం వారి రాజకీయ సంకోచాన్ని సూచిస్తోంది. "బీజేపీకి భయపడుతున్నాయా?" అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది.ఈ మూడు పార్టీలు బీజేపీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పొత్తులో ఉన్న నేపథ్యంలో, కేంద్రం ప్రతిపాదించే డీలిమిటేషన్ విధానానికి వ్యతిరేకంగా నిలవడానికి సాహసం చేయడం లేదు.కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకించే వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా లాభదాయకం కాదని ఈ పార్టీలు భావించవచ్చు. ఇవి రాజకీయ లెక్కలు కావొచ్చు, కానీ ప్రజా ప్రయోజనాలకంటే అవి మించినవిగా ఉండకూడదు.పన్నుల పంపక వ్యవస్థను మరింత సమతుల్యంగా మార్చాలి. రాష్ట్రాల ఆదాయ సృష్టి సామర్థ్యాన్ని, పన్నుల వాటాను పరిగణనలోకి తీసుకునే విధానం అవసరం. అదే విధంగా, డీలిమిటేషన్ విషయంలో కూడా కేవలం జనాభా ఆధారంగా కాకుండా అభివృద్ధి, పాలన నాణ్యత వంటి అంశాలను పరిగణించాల్సిన అవసరం ఉంది. ఏపీ మినహా మిగతా దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు డిమాండ్ చేసినట్టు డీలిమిటేషన్ ను మరో 25 ఏళ్లు వాయిదా వేయడం మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


– (ఏ.అమరయ్య, సీనియర్ జర్నలిస్టు)



## ఉగాది ఉత్సవాలకు శ్రీశైలం రెడీ..

### ● శ్రీగిరుల్లో కన్నడ భక్తుల సందడి...

**శ్రీశైలం ప్రతినిధి:** భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కొలువైన శ్రీశైల క్షేత్రంలో శ్రీశైలంలో గురువారం నుంచి సోమవారం వరకు ఉగాది మహోత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలకు దేవస్థానం ఏర్పాట్లు పూర్తి చేసింది.గురువారం ఉదయం 9 గంటలకు యాగ శాల ప్రవేశంతో ఉత్సవాలు మొదలవుతాయని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.భ్రమరాంబ అమ్మవారు ఉదయం మహాలక్ష్మీ దేవిగా భక్తులను అనుగ్రహించనున్నారు.ఈ తర్వాత పలు పూజా క్రతువులు కొనసాగుతాయని.. సాయంత్రం అమ్మవారికి విశేష అర్చనతో పాటు హోమాలు నిర్వహించనున్నట్లు రాత్రి సమయంలో స్వామి అమ్మవార్లు రాత్రి భృంగి వాహనంపై విహరిస్తారని తెలిపారు.ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్దుద్దీపాలు, రంగరంగుల పూలతో అలంకరించారు. మరో వైపు ఆలయానికి కన్నడ భక్తుల తాకిడి పెరిగింది.ఉగాది మహోత్సవాల్లో మల్లన్నను దర్శించుకునేందుకు వందల కిలోమీటర్ల దూర ప్రాంతాల నుంచి కాలినడకన శ్రీశైల క్షేత్రానికి చేరుకుని మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.గురువారం నుంచి రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందిద. ఈ క్రమంలో స్వామివారి గర్భాలయ స్పర్శ దర్శనాలు నిలిపివేసి.. భక్తులందరికీ అలంకార దర్శనాలు కల్పించనున్నట్లు ఈవో తెలిపారు.దర్శనానికి వచ్చే భక్తులు దేవస్థానం అధికారులు సిబ్బందితో పాటు పోలీసు, సెక్యూరిటీ, శివ సేవకులకు సహకరించాలని ఆయన కోరారు.







# బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం ఇక ఢిల్లీలో..

● బీసీ రిజర్వేషన్ అమలు కోసం ఏప్రిల్ 2న హలో బీసీ..చలో ఢిల్లీ ● బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో, స్థానిక సంస్థల్లో 42 శాతం ఇవ్వాల్సిందే.. ● హలో బీసీ..చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, నేతలు



**హనుమకొండ, మార్చి 26:** బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసింది..ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టిన హలో బీసీ..చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన హన్మకొండలోని నక్కల గుట్టలో గల హరిత హెూటల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42% కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం గల్లీలో పోరాటం ముగిసిందని, ఇక ఢిల్లీలో పోరాటం చేయబోతున్నా మన్నారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఢిల్లీని బీసీల దండు ముట్టడించబోతుందని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదిలోగా కేంద్ర ప్రభుత్వం 42% బీసీ బిల్లు కేంద్రం ఆమోదిస్తే విజయోత్సవ సభ పెడతామన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తే కేంద్రంలోనే అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. బీసీ నినాదాన్ని ఇక ఎవ్వరూ ఆపలేరన్నారు. బీసీలను అణగదొక్కాలని చూస్తే వదిలిపెట్టబోమన్నారు. బీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు కూడా కారాదని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు అన్యాయం చేస్తే వెంటాడుతాం..మేలు చేస్తే గుండెల్లో దాచుకుంటామన్నారు. మా పోరాటంతోనే 42% రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహిళలు, విద్యార్థులు, యువకులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, అరేగంటి నాగరాజు,పెరుమాండ్ల అనిల్, మారపెల్లి సమ్మయ్య, తంగళ్లపెల్లి రమేష్, పంజాల మధు పాల్గొన్నారు.

# మా బజారుకు సిమెంట్ రోడ్డు వెయ్యరా...?

● ఎందుకు మాపై వివక్షా..? ● కాకతీయ నగర్ కాలనీ వాసుల ఆవేధన



**బయ్యారం, మార్చ్ 26:** బయ్యారం మండలంలో కాకతీయ నగర్ కాలనీ లోని సీసీ రోడ్డు నిర్మాణంలో మా బజారు పై వివక్ష ఎందుకని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటే బురద మయంతో ఉంటుందని బయ్యారం గ్రామం ఏర్పడినప్పటి నుండి మా కాలనీ ఉందని అయినా పాలకుల వివక్షతో మా బజారుకు సిమెంట్ రోడ్డు వేయకుండా పక్షపాతం చూపుతున్నారని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు.ఇండ్లు లేని రియల్ ఎస్టేట్ భూములకు, ఖాళీ ప్లాట్లు చేసిన ప్రాంతాలలో సిసి రోడ్లు వేసి బిల్లులు చేసుకున్న కాంట్రాక్టర్లు నిత్యం రద్దీగా ఉండే స్థానికులు తిరిగే మా బజారులో మాత్రం సిసి రోడ్డు వేయకపోవడం ఏమిటని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు వివక్షమాని,ప్రజా ప్రతినిధులు మాపై కరుణించి సిమెంట్ రోడ్డు వేయాలని కాలనీ వాసులు భద్రమ్మ,కాసం ఉమా, సుజాత,కళమ్మ,వెంకటప్పులు,రాంరెడ్డి, తదితరులు కోరుతున్నారు.

# నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం


● ఆపరేషన్ చేయించి ఆదుకున్న మెట్‌పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ● అన్ని ఆసుపత్రిలో బాలికకు శస్త్ర చికిత్స



**కోరుట్ల మార్చ్ 26:** మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. ఇప్పటికే ఎం తోమంది నిరుపేదలకు ఉచిత వైద్య స దుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్స రాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వ హించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిం చారు. వివరాల్లోకి వెళితేజగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బీ.భవ్యశ్రీ అను బాలిక రాధా ధ ర్మరాజుల కుమార్తె గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవ డంతో ఈ విషయం తెలుసుకున్న మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వా హకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమ నించి తమకు చెందిన హైదరాబాదులోని కొంపల్లిలో గల అన్ని ఉమెన్స్ ఆసుపత్రి లో అడ్మిషన్ ఇప్పించి చికిస్త ప్రారంభిం చారు.బాలికకు వైద్య పరీక్షలు నిర్వహిం చిన అనంతరం చాతిలో ఏర్పడిన కణతి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తిం చారు. వెంటనే ఈ విషయాన్ని వారి తల్లి దండ్రులకు వివరించి ఆపరేషన్ చేయా లని సూచించారు. తల్లిదండ్రుల అనుమ తి మేరకు ఆపరేషన్ ను విజయవం తంగా పూర్తి చేసి చాతిలో పేరుకుపో యిన కణతిని తొలగించారు.ఈ ఆప రేషన్ కు బయట ఆసుపత్రుల్లో సుమా రు రూ.80 వేల వరకు ఖర్చు అవుతుం డగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గ మనించిన ఆసుపత్రి నిర్వాహకులు మె ట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆ ధ్వర్యంలో ఆపరేషన్ ను ఉచితంగానే చేశారు. బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థి తిని గమనించి మానవత్వంతో ముందు కు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహిం చిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చి ట్నేని హేమా రెడ్డి రఘులకు కుటుంబ స భ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఉచిత ఆపరేషన్ చేయడానికి ముందు కు వచ్చిన సందర్భంగా మెట్ పల్లి పరి సర ప్రాంత ప్రజలు వైద్యులకు కృతజ్ఞ తలు తెలిపారు. ఇలాంటి సేవా కార్య క్రమాలను నిరంతరం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ లో త్రిభువన్ విశ్వ విద్యాలయ బిల్లుపై క్వశ్చన్ అవర్‌లో మాట్లాడిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

● దేశవ్యాప్తంగా సహకార రంగ విస్తరణకు శాటిలైట్ క్యాంపస్ లు అవసరం ● సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శాటిలైట్ క్యాంపస్‌లను ప్రోత్సహించాలి ● తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్‌లు, మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలి ● వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనిని పరిశీలిస్తున్నాం




**హనుమకొండ, మార్చి 26:** పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా త్రిభువన్ సహకార విశ్వ విద్యాలయ బిల్లు పై బుధవారం ఎంపీ డా.కడియం కావ్య పార్లమెంట్ లో క్వశ్చన్ అవర్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సహకార రంగంలో సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని ఇందులో నైపుణ్యం కోసం విశ్వవిద్యాలయాల స్థాయి సంస్థలను నెలకొల్పడం హర్షనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. త్రిభువన్ విశ్వవిద్యాలయ సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ సూచించారు. లోక్‌సభలో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు ఆశాకిరణాలతోపాటు అనిశ్చితిని కూడా తెస్తోందని, వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనినిజాగ్రత్తగా పరిశీలిస్తున్నామని ఆమె అన్నారు. గుజరాత్‌లోని ఆనంద్‌లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో శిక్షణ, పరిశోధనకు ఊతమిస్తుందని, అయితే వరంగల్ రైతులకు ఇది అందుబాటులో ఉంటుందా అని ఎంపీ ప్రశ్నించారు. ఇర్మాను విశ్వవిద్యాలయంగా మార్చడం సానుకూలమైనప్పటికీ, గ్రామీణ భారత అవసరాలకు ఇది ఎలా సరిపోతుందని ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్‌లు, మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సహకార ఉద్యోగుల సామర్థ్యం కోసం 5 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక, 50% గ్రామీణ కార్మికులకు శిక్షణ, 10 ప్రాంతీయ కేంద్రాల ఏర్పాటు వంటి లక్ష్యాలను బిల్లులో చేర్చాలని డా. కావ్య కోరారు. "వరంగల్ కాకతీయ వారసత్వం సామూహిక పురోగతిని నేర్పింది. ఈ బిల్లు చిన్న రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సమానత్వ దీపస్తంభంగా ఈ బిల్లు ఉపయోగపడాలి " అని పేర్కొన్నారు. సహకార లభ్యత, సమ్మిళిత భావన, పారదర్శకత కోసం ఈ బిల్లును సమర్థవంతంగా రూపొందించాలని సభను కోరారు. "గ్రామీణులకూ ఉపకరించే సహకార బిల్లు కోసం వరంగల్ చూస్తోంది, తెలంగాణ ఎదురుచూస్తోంది" అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

# బయ్యారం హాస్పిటల్ డాక్టర్‌గా విజయ్ కుమార్ బాధ్యతలు



**బయ్యారం, మార్చ్ 26:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గతంలో ఇంచార్జ్ డాక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ సాగర్ తమ విధులు సక్రమంగా నిర్వహించక పోవడంతో జిల్లా అధికారులు డిఎంహెచ్ఓ మురళీధర్ చర్యలు తీసుకొని,ఆయన స్థానంలో డాక్టర్ విజయ్ కుమార్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆరోగ్య సమస్యలపై నిత్యం అందుబాటులో ఉండే విధంగా సేవలందిస్తామని ప్రతి ఒక్కరు వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చి తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించు కోవాలని కోరారు. మండల కేంద్రంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు నిత్యం అందుబాటులో ఉంటారని వారి సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు.గతంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించి,బదిలీ పై బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినట్లు తెలిపారు.

# ప్రజా వాణినికీ వచ్చిన దరఖాస్తుల వెంటనే పరిష్కారించాలి

● తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య

**చిట్యాల, మార్చి 26:** జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య .తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు దూడపాక సాంబయ్య. అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు కనకం తిరుపతి లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల పలు సమస్యలు గ్రామాల్లో ఉన్నాయన్నాయని వాటి పరిష్కారానికి మండలలో నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పిన ప్రకారం గత 17న దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ఇంతవరకు వాటిని పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. గత సోమవారం రోజున చిట్యాల లో నిర్వహించిన ప్రజా వాణి కి 4 దరఖాస్తులు వచ్చాయని వాటితో పాటు ఈ సోమవారం ప్రజావాణికి కూడ కొన్ని దరఖాస్తులు వచ్చాయని చెప్పారు . గత ప్రజా వాణి లో చిట్యాల మండల కేంద్రంలోని దళితులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన 5 ఎకరాల భూమికి హద్దులు సరి చేయాలని ఇచ్చిన దరఖాస్తు తో పాటు మిగిలిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు



# శివనగర్ 35వ డివిజన్‌లో ఘనంగా కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు





**హనుమకొండ, మార్చి 26:** కొండా దంపతుల ముద్దుల కూతురు కొండా సుష్మిత పటేల్ జన్మదిన సందర్భంగా... శివనగర్ 35వ డివిజన్ లో ని డాన్ బోస్కో అనాధాశ్రమం లో బుధవారంకొండా యువసేన జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ 35వ డివిజన్ అధ్యక్షులు రేణుకుంట్ల శివకుమార్ ఆధ్వర్యంలో కొండా సుష్మిక పటేల్ ( చిట్టక్కా ) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివనగర్ లోని డాన్ బోస్కో అనాధాశ్రమంలో కేక్ కట్ చేసి అనాథ పిల్లలకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జావీద్, మేకల కార్తిక్, జూన్నాడ అస్మిత, డి ప్రవీణ్, వాజీద్, కాంగ్రెస్ నాయకుడు కొండా అభిమానులు పాల్గొన్నారు.

# కురవిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జెడ్పీటిసి అంబటి వీరభద్రంగౌడ్



**కురవి మార్చి 26:** మండల కేంద్రంలో డబుల్ బెడ్రూం కాలనీలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ సహకారంతో మంజూరైన సీసీ రోడ్డు పనులను కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీజెడ్పీటీసీ అంబటి వీరభద్రం గౌడ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలప్రధానకార్యదర్శి అవిరే మోహన్ రావు, కురవి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేందర్, ఆలయదర్మకర్త చిన్నం గణేష్, కాంగ్రెస్ నాయకులు బాజ వీరభద్రం, బుక్క నాగరాజు, మిరియాల లక్ష్మయ్య, కామిండ్ల వీరన్న, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీధర్, బాణోత్ లక్ష్మణ్ నాయక్, తరాల వీరన్న, చిన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

- గార్ల-బయ్యారం సీఐ బి.రవికుమార్

**బయ్యారం, మార్చ్ 26:** బయ్యారం మండలానికి చెందిన ఒక వ్యక్తి గంజాయి సేవిస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు బయ్యారం ఎస్ఐ తన సిబ్బందితో గంజాయి సేవిస్తున్న వ్యక్తి ఇంటికి వెళ్లి ఇద్దరు పంచుల సమక్షంలో గంజాయి సేవిస్తున్న సమయంలో అతన్ని ఇంటిగ్రేటెడ్ ఈ- జెడ్ యూరిన్ టెస్ట్ చేయగా తనకి గంజాయి సేవిస్తున్నట్టు పాజిటివ్ రావడంతో అతన్ని ప్రశ్నించగా తాను హైదరాబాదులో కాలేజీలో చదువుతున్న సమయంలో గంజాయి కి అలవాటు పడి కాలేజీ మానేసి బయ్యారం వచ్చి మహబూబాబాద్ గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి కోనుగోలు చేసుకుని సేవిస్తున్నానని పంచుల సమక్షంలో చేసిన నేరమును ఒప్పుకున్నాడు. బయ్యారం ఎస్ఐ ఫిర్యాదు మేరకు గార్ల బయ్యారం సీఐ బి.రవి కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.గార్ల, బయ్యారం చుట్టుపక్కల గ్రామాల్లో ఎవరైనా గంజాయి సేవించడం కానీ కొనుగోలు చేయడం కానీ అమ్మడం గాని చేస్తే గంజాయి టెస్ట్ కిట్ ద్వారా టెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.



# న్యాయ కళాశాల మంజూరుపై కరీంనగర్ కోర్టులో కాంగ్రెస్ న్యాయవాదుల సంబరాలు



**కరీంనగర్,మార్చ్26:** కరీంనగర్ జిల్లాకు న్యాయ కళాశాల మంజూరైన సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టులో స్వీట్ల పంపిణీ జరిగింది. కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, స్టేట్ జాయింట్ కన్వీనర్ భూక్య రజనీష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు న్యాయ కళాశాల మంజూరు కావడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రులు పొన్నం ప్రభాకర్ కి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కొత్తకొండ శంకర్, కో కన్వీనర్ సృజన్, సీనియర్ న్యాయవాదులు రాచకొండ ప్రభాకర్, మంచి కట్ల రాజేషం, పెంచాల లక్ష్మణరావు, కనపర్తి వెంకటరమణాచారి, శివ మడిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# గోపా తండాలో సీసీ రోడ్లను ప్రారంభించిన కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్



**సీరోల్ మార్చి 26:** మండలం గోపతండ, హట్య తండా గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ సహకారం తో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధుల నుండి వ 5 లక్షల సీసీ రోడ్లను శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం , నల్లెల్ల గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లయ్య ,లింగ్యా తండా(బి) గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ , మాజీ ఎంపీటీసీ లింగ్యా నాయక్ , టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కురవి మండలం ఇంచార్జి మాలోత్ రమేష్ నాయక్ ,గోపతండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా బీగనా నాయక్ , మాజీ ఉప సర్పంచ్ మాలోత్ బాలాజీ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ మాలోత్ నాగేష్ నాయక్ , యూత్ నాయకులు భూక్య విజయ నాయక్ , బాదావత్ వెంకటేష్ నాయక్ , బిక్షపతి నాయక్ , మండల నాయకులు గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మాదిగ సమాజానికి సముచిత ప్రాతినిధ్యం ఇచ్చేలా విజ్ఞప్తి



**హైదరాబాద్,మార్చ్26:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంటరీ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్, పెద్దపల్లి,వరంగల్ నియోజకవర్గాలలో మాదిగ సమాజానికి ఒక్క సీటు కూడా కేటాయించలేదు. ఈ జిల్లాల్లో మాదిగ సమాజం పెద్ద సంఖ్యలో ఉంది.అదే సమయంలో, ఇటీవల MLA కోటా MLC ఎన్నికల్లో కూడా మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేదు. మేము ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఉన్నాము. కానీ మా సమాజానికి రాష్ట్ర మంత్రివర్గంలో మా జనాభా ప్రకారం తగినంత ప్రాతినిధ్యం లేదు. మేము ఏ వర్గానికి వ్యతిరేకం కాదు. మా జాతికి సరైన ప్రాతినిధ్యం కావాలని, మా మాదిగ సమాజం నుంచి ఒక మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ, మాకు రాబోయే రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది.




# బిజెపి బీఆర్ఎస్ ఇద్దరు దోపిడీ దొంగలే....

**కరీంనగర్,మార్చ్26:** కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ బిజెపి బీ ఆర్ఎస్ రెండు పార్టీలు దోపిడి దొంగలే, పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పుడు బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేసుకుంటూనే కాలమెల్లదీసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కనుసన్న లలోనే తెలంగాణ రాష్ట్రంలో అధికారం కొనసాగించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని దోచుకున్నారు.కరీంనగర్ లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ కి మతిస్యమించింది. రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి చల్ల హరిశంకర్ కి లేదు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పేరుతో అవినీతి జరిగిందని చల్ల హరి శంకర్ ఒప్పుకున్నట్టే. కాంట్రాక్టర్స్ దగ్గర కమీషన్లు తీసుకొని భవనాలు ఇంటి నిర్మాణాలు చేపట్టుకున్నారని ఒప్పుకున్నట్టే.స్మార్ట్ సిటీ పేరుతో అభివృద్ధి ముసుగులో కరీంనగర్ ను అవినీతి కరీంనగర్ గా మార్చిన బీఆర్ఎస్ పార్టీ ఈరోజు మంత్రి పున్నం ప్రభాకర్ గురించి మాట్లాడడం హాస్యస్పదంగా ఉంది. పుట్టిన గడ్డ ఐన కరీంనగర్ కు లా కళాశాల, 70 ఎలక్ట్రికల్ బస్సులు తీసుకొచ్చిన ఘనత మంత్రి పొన్నం ప్రభాకర్ దే గతంలో పాస్పోర్ట్ ఆఫీసు తిరుపతి రైలు తీసుకు రావడం మెడికల్ కాలేజ్ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసింది రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనత అని తెలవటం లేదా?!! ఈ విషయాలు చల్ల హరిశంకర్ కి కనబడటం లేదా?! పది సంవత్సరాలు బీ ఆర్ ఎస్ అధికారం లో ఉండి మీ నాయకుడు మాజీ మంత్రి గంగుల కమలాకర్, కరీంనగర్ కి ఏం చేసినారు . బీ ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసినారు. ఫీజు రియాంబర్స్ మెంట్ బకాయిను కూడా పూర్తి చేయలేకపోయినారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం లో వున్నప్పుడు నిరుద్యోగ బృతి ?3,000 ఇస్తానని హామీఇచ్చి ఇవ్వలేకపోయారు. అందుకే రాష్ట్రం లో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది, అందుకోసమే ప్రజలు బీ ఆర్ ఎస్ ను ఓడగోట్టినారు. అయినా కూడా మీరు ఈ విధంగా మాట్లాడడం మీకు మతి స్థిమితం లోపించిదని నేను భావిస్తున్నాను. అభివృద్ధి అంటే నీళ్లు నిధులు నియమాకాలు అని చెప్పుకోవడం తప్పా మీరు చేసింది ఏమీ లేదు. కనీసం మీరు పేద వాళ్లకు రేషన్ కార్డు కూడా ఇవ్వలేని పరిస్థితి. ఈరోజు రేషన్ కార్డు లేకపోవడం వల్ల చాలామంది అర్హులు కూడా పథకాలను అందుకోలేకపోవడం జరుగుతుంది. మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డులు జారీకి ప్రక్రియ కొనసాగుతుంది. మా కాంగ్రెస్ ప్రభుత్వం జీరో కరెంట్ బిల్లు,500 కు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంక ల్పిస్తుంది. కరీంనగర్ లో జరుగుతున్న అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వందే,బీ ఆర్ ఎస్ పాత్ర అవినీతి తప్ప ప్రజల కోసం చేసింది ఏమీ లేదు.కేంద్రం లో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత జిడిపి రేటు తగ్గిపోయింది. బ్యారల్ల రేట్లు పెరగకపోయినా డీజిల్ రేటు పెట్రోల్ రేటు పెరగడం జరిగింది. పేదరికం పెరిగిపోయింది. నిరుద్యోగం పెరిగిపోయింది. కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే నల్ల ధనాన్ని వెనక్కి తీసుకొని వస్తా అని చెప్పిన హామీలు ఏమైనాయి. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నారు. 15 లక్షల రూపాయలు ఒక్కొక్కళ్ళకి ఇస్తా అని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసింది బిజెపి ప్రభుత్వం కాదా?!! బిజెపి బీఆర్ఎస్ దొంగలు అని చెప్పడానికి ఇదే నిదర్శనం.జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఫహాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జరిపోతుల వాసుకొత్తపెల్లి మండల్ వైస్ ప్రెసిడెంట్ ఉల్లందుల అనిల్ అంజిత్ రెడ్డి రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారం కోసం 28న నిరసన దీక్ష...

**● రైతాంగ సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.. ● బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...**




**కరీంనగర్,మార్చ్26:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని , అందుకే రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ఈ నెల 28 న కరీంనగర్లోని కలెక్టరేట్ వద్ద రెండు గంటల నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం రోజున కరీంనగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలోకిసాన్ మోర్చా నాయకులు, ఉమ్మడి జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూరైతు ల సమస్యల పరిష్కారం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రధానంగా రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా ఉందని , నేటికీ జిల్లాలో వేలాది మంది రైతులు రుణమాఫీ కోసం రైతులు కాళ్ళ అరిగేలా సంబంధిత కార్యాలయాలు అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, రైతు భరోసా విషయంలో కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగాన్ని గోసపెడుతుందన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని , రైతు రుణమాఫీ, రైతు భరోసా అంశాలలో రైతాంగానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇట్టి నిరసన దీక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో రావడానికి ఎన్నో మాయమాటలు చెప్పి , అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రధానంగా ఆరూ గ్యారంటీలు, 420 హామీలు, అడ్డగోలు వాగ్దానాలతో ప్రజలను నయవంచన గురి చేసిందన్నారు. అన్నం పెట్టే రైతన్నను కూడా తీవ్రంగా మోసం చేసిందన్నారు. రుణమాఫీ పై అనేక ఆంక్షలు , కోర్రిలు, నిబంధనలు పెట్టి రైతాంగాన్ని ఏడిపిస్తుందన్నారు. సాక్షాత్తు అసెంబ్లీ వేదికగా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు లక్షల పై రుణం ఉన్నవారికి, రుణమాఫీ వర్తించదని ప్రకటన చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో అందరికీ రుణమాఫీ చేస్తామని, నేడు కొందరికే రుణమాఫీ చేస్తూ రైతులను కాంగ్రెస్ సర్కార్ నట్టేట మోసం చేసిందని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి , జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కరివేద మహిపాల్ రెడ్డి లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**● తెలంగాణ నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం ఒక వరం**

**● కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**



**కరీంనగర్,మార్చ్26:** కరీంనగర్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, నిరుద్యోగ యువతి యువకులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో ఎన్నడూ కనీ విని ఎరుగని రీతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని యువతీ యువకులందరికీ మేలు కలిగే విధంగా దాదాపు 6000 కోట్ల రూపాయలు కేటాయించి రాజీవ్ యువ వికాసం రూపొందించారని ఆయన తెలియజేశారు. గత టిఆర్ఎస్ పాలనలో ఎస్సీ ఎస్టి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారని, అదేవిధంగా అన్ని కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఈ పథకాన్ని రూపొందించారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే మీసేవ కేంద్రాల ద్వారా ఈ పథకానికి దరఖాస్తులు తీసుకుంటున్నారని ఏప్రిల్ 5 చివరి తేదీ అని ఆయన తెలియజేశారు. 50 వేల నుండి 4 లక్షల వరకు రుణాలు ఇస్తారని స్కీమును బట్టి 60% నుండి 90% వరకు సబ్సిడీ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందంను సన్మానం..

**- జమ్మికుంట మండల నూర్ భాషా సంఘం.**




**జమ్మికుంట,మార్చ్26:** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం ను బుధవారం రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జమ్మికుంట మండల నూరు భాషా సంఘం మండల అధ్యక్షుడు మొహమ్మద్ అలీ భాయ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా నూర్ భాషా సంఘ నాయకులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఈనెల 31వ తేదీన జరిగే తమ రంజాన్ పండుగ రోజున స్థానిక పాత వ్యవసాయ మార్కెట్లో నమాజ్ చేసుకొనుటకు పర్మిషన్ కోసం పత్రం అందజేసినారు ఇట్టి విషయాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన స్థానిక చైర్మన్ స్వప్న సదానందం పర్మిషన్ ఇవ్వాల్సిందిగా ఆదేశించారు ఈ కార్యక్రమంలో నూర్ భాషా సంఘం నాయకులు ఎండి అబ్బాస్ రఫీ మహమ్మద్ ముజ్జు రఫీ అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చరిత్ర గురించి చెబితే బిఆర్ఎస్ నేతలు ఎందుకు ఉలికి పడుతున్నారు..?

**● కెసిఆర్ గురించి కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడిన దాంట్లో తప్పేముంది.. ● కరీంనగర్ బి ఆర్ ఎస్ నేతలు వాస్తవాలను జీర్ణించుకోలేక అవాకులు చేవకులు పేలుతున్నారు.. ● చల్లా హరిశంకర్ తన స్థాయి పరిధికి మించిమాట్లాడుతున్నారు.. ఆయనకు ఎన్నికల్లో పోటీ చేసిన చరిత్ర లేదు.. ● నామినేటెడ్ పొలిటిషన్‌కు, ప్రజల్లోకెళ్లి వచ్చిన నాయకుడికి తేడా ఏంటో బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు తెలుసుకుంటే మంచిది.. ● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్**

**కరీంనగర్,మార్చి26:** చరిత్ర తెలిసిన వాళ్లకు కేసీఆర్ అసలు బాగోతం ఏంటో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదని , కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు చరిత్రలో ఉన్నవే, మాట్లాడుకున్నవే నని , బిఆర్ఎస్ నేతలు వాళ్ల జాతిపిత , ఉద్యమ నేత కెసిఆర్ గురించి వాస్తవాలు తెలియకపోతే తెలుసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల కెసిఆర్ గురించి చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది..? కెసిఆర్ చరిత్ర గురించి చెబితే బి నేతలు ఉలికి పడుతున్నారని, వాస్తవాలను జీర్ణించుకోలేక అవాకులు చేవాకులు పేలుతున్నారని ఘాటుగా విమర్శించారు. కేసీఆర్ అసలు చరిత్ర లో దొంగ నోట్ల అంశంలో, కేంద్రమంత్రిగా పని చేసినప్పుడు సహారా స్కాం ఈఎస్ఐ స్కాం లలో ఆయన పేరు ప్రధానంగా వినిపించిందని, పత్రికల్లో కథనాలు వచ్చాయని, ఈచరిత్ర గురించి కరీంనగర్ బిఆర్ఎస్ నేతలకు తెలియకపోతే తెలుసుకుంటే మంచిదన్నారు. అసలు కరీంనగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కి కనీస రాజకీయ పరిజ్ఞానం లేదని ఆయన ఈ సందర్భంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. చల్ల హరి శంకర్ ప్రజా క్షేత్రంలో నుంచి వచ్చిన నాయకుడు కాదని, ఆయన ఏ ఎన్నికల్లో కూడా పోటీ చేసిన చరిత్ర లేదని, ఆయన ఓ నామినేటెడ్ పొలిటిషన్ అన్నారు. అలాంటి వ్యక్తి ప్రజల మన్ననలతో, ఆశీస్సులతో కరీంనగర్ పార్లమెంటు నుండి రెండుసార్లు గెలుపొంది కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ కుమార్ గురించి మాట్లాడే అర్హత స్థాయి ఉందా అని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు హరి శంకర్ పరిధికిమించిమాట్లాడుతున్నారని , ఆయన నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్, తాజా మాజీ కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, వంగల పవన్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి కరీంనగర్ జోన్ అధ్యక్షులు బండారి గాయత్రీ దేవి, శ్రీనివాస్, తణుకు సాయి , ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# చెర్ల బుత్కూర్లో జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్ కార్యక్రమం...



**కరీంనగర్ రూరల్,మార్చ్26:** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, కరీంనగర్ రూరల్ మండలం, చెర్లబుత్కూర్ గ్రామంలో... "జై బాపు, బై భీమ్, జై సంవిధాన్" కార్యక్రమాన్ని.. పురస్కరించుకొని.. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ పురుమల్ల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో... కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. "కేంద్రా హెూం శాఖా హెూదాలో అమిత్ షా అంబేద్కర్ ని అవమానపరిచేలా చేసిన వాఖ్యలకు నిరసనగా.. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఏప్రిల్ 2వ తేదీ నుండి 10 వ తేదీ వరకు "జై బాపు, బై భీమ్, జై సంవిధాన్" ప్రజా చైతన్య యాత్ర చేపట్టాలని, ఆ కార్యక్రమంలో.. ప్రతీ కార్యకర్త పాల్గొని ప్రతి గడపకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆసంపెల్లి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి, కరీంనగర్ రూరల్ మండల గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇఫ్తార్ విందులు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి..మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి

- ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరైన నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్





**కరీంనగర్ జిల్లా మార్చి 26:** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయంది... గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా మారుతాయని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు, ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఆధ్వర్యంలో కాశ్మీర్ గడ్డ ఐబీఏ గార్డెన్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కు, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం మాజీ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు అలుగునూర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికారు, ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జుర వండ్లు, డ్రైఫ్రూట్స్ ఏర్పాటు చేసి రోజును విరమింపజేశారు. ఈసందర్భంగా మాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. సనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. ఏడాదిలో 11 నెలలు తమ కోసం, ఒక నెల రమాజన్ మాసం మొత్తం అల్లాహ్ కోసం కేటాయించి, చిన్న తప్పు చేయకుండా, చెడుకు దూరంగా ఉండి పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించడం అంటే ఏకేశ్వరుడైన అల్లాహ్ కరుణా కటాక్షములు పొందడమేనన్నారు. అనంతరం ఇస్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కు పూలమాలలు, శాలువాతో ఇస్లామీయ సంప్రదాయ బద్ధంగా ఎంఐఎం నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ దావాతే ఇఫ్తార్ విందుకు ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 4వేల మందికి పైగా హాజరై విజయవంతం చేశారు. హాఫిజ్ యూసుఫ్ సమాజ్ ముగ్రిబ్ నదివించగా, మౌలానా అలీముద్దీన్ నిజామి, మౌలానా ఘుఫ్రాన్ దుఆ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, అలిబాబా, అజర్ దబీర్, ఉమ్మడి జిల్లా ఎంఐఎం నాయకులు, నగర ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ఎంఐఎం అభిమానులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు.

# ఇఫ్తార్ విందుతో- ఎస్సీ, బీసీల బంధుత్వం



**మోర్తాడు, మార్చి 26 :** 1949లో మౌలానా హజరత్ మొహిన్ గారు అంటరాని వ్యక్తిఐన అంబేద్కర్ కు ఇఫ్తార్ విందు ఇచ్చి తమ ఇస్లాం ధర్మం సమానత్వాన్ని కోరుతుందేనే చక్కని సందేశమిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లింలకు మధ్య బంధుత్వం నిర్మించే విందుగా మనం గుర్తించాలని ముంబై బహుజన మేధావి మూలనివాసి మాలజీ హితబోధ చేశారు. బుధవారం సాయంత్రం జిల్లా నిజమాబాద్ మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో పాలెం జమాతే తబ్లీగ్, అంబేద్కర్ యువజన సంఘం (ఏ.వై.ఎస్) సంయుక్తంగా ఊరి జామ మస్జిద్ పరిసరంలో ఇఫ్తార్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పితా జ్యోతిరావు సావిత్రిమాయి పూలే దంపతులకు నివాసం ఏర్పాటే కాకుండా, తమ ఇంటిని పాఠశాల నడపడానికి మద్దతు చేసిన ఉస్మాన్ షేక్, చెల్లె ఫాతిమా షేక్ ల త్యాగాన్ని తాము మర్వాలెం. మహాద్ సత్యాగ్రహ పోరాట సమయంలో జాకీర్ సాహబ్ గారి సహకారాన్ని కూడా విస్మరించలెం. కావున చరిత్ర పొడవునా ముస్లింలకు ఎస్సీ బీసీలకు అవినవాభవ సంబంధం ఉంది. దానిని బహుజన లోకం మున్ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పాలస్తీనాలో సామాన్య ముస్లిం ప్రజల నరసంహరం ఆగాలి. కేంద్ర ప్రభుత్వం ఇజ్రాయేల్ పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. దేశంలో విస్తరిస్తున్న బ్రాహ్మణీయ మతోన్మాద విషవల్లి ని ప్రజాస్వామ్య పద్ధతిలో జవాబు ఇవ్వాలని మాలజీ కోరారు. ఇందులో తబ్లిగ్ అధ్యక్షులు ఎం.ఏ అజ్మాత్, ఉపాధ్యక్షులు ఎం.ఏ జాహీర్, కార్యదర్శి ఎం.ఏ కలీం, హైమద్ టాక్టర్, హైమద్ ఖురేషి, షకీల్ మెకానిక్, ఎం.ఏ ఖాలీల్ భేగ్, కమాలుద్దిన్, మక్బూల్, మొహమ్మద్, తోసహ ఏ.వైఎస్ అధ్యక్షులు మల్లురి బాబురావు, ప్రధాన కార్యదర్శి పల్గిరి గణేష్, మాజీ ఉపసర్పంచ్ మల్లురి రాజారాం, బీసీ నేత ఘోడ్కె రవీందర్, పులి నచ్చయ్య, జర్నలిస్టులైన అంగులి మాలజీ, మామిడి రాజు, సురేష్ షాహు, ప్రఖ్యాత కవిరాజా తదితర్లు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై సర్కార్ ఉక్కుపాదం

- సిట్ ఏర్పాటు నిర్ణయంపై ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి హర్షం



**కరీంనగర్ జిల్లా, మార్చ్26:** యువకుల ప్రాణాలు తీస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై ఉక్కుపాదం మోపేందుకు సిట్ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా మిగితా రాష్ట్రాల్లోనూ ఆన్లయిన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది యువకులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లయిన్ బెట్టింగ్ లతో మరణిస్తున్న సంఘటనలు రోజురోజుకు వెలుగు చూసుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆన్లయిన్ బెట్టింగ్ లు, గేమింగ్, రమ్మీ కేసులపై చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తున్నట్లుగా అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రకటన చేయడం సంతోషకరమని కవ్వంపల్లి పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్లపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సరదాగా మొదలైన ఈ బెట్టింగులు వ్యసనంగా మారి ప్రాణాలను బలిగొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఉచ్చులోంచి బయట పడలేక, అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. యువత, విద్యార్థులు పనులు మానేసి గంటల తరబడి ఆన్‌లైన్ గేమ్‌లు ఆడుతున్నారని, ఒక్కోసారి సహనం కోల్పోయి గొడవలకు దిగుతున్న సంఘటనలు కూడా లేకపోలేదని, వీటి నిరోధానికి పోలీసు నిఘా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బెట్టింగ్ నేరస్తులపైననే కాకుండా ఆన్లయిన్ బెట్టింగ్ యాప్ ను ప్రమోట్ చేసే వారిపైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వ్యక్తం చేశారు.

# మా భూమిలో అక్రమంగా పంట వేస్తే ఊరుకోవాలా..?









**ములుగు జిల్లా, మార్చి 26 :** వెంకటాపూర్ మండల కేంద్రంలోని లింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల జంపాల కనకలక్ష్మి మరియు వారి కుమారులమైన జంపాల రవీందర్ అండ్ సోదరులు అనువారము వెంకటాపూర్ శివారు లింగాపూర్ వద్ద 26 సంవత్సరాల క్రితం పట్టాభూములు 18 ఎకరాల 36 గుంటలు కొనుగోలు చేసి సాగులో ఉంటున్నాము అందులో కొంత భూమిలో 2016 సంవత్సరం లో జామాయిల్ చెట్లను కూడా నాటాము అలా సాఫీగా సాగుతున్న సమయంలో 2020 నుండి చింతల చరణ్ మరియు తైలం గౌతం సాగర్ వారి సోధరులు భూములు కొన్నవాల్లు కాదు వారసత్వం పేరుతోని సర్వేల పేరుతోని దౌర్జన్యంగా మా భూముల్లో ఫెన్సింగ్ వేయడం కౌలుకు ఇవ్వడం చేసారు దానితో పాటుగా 2000 మాజామాయిల్ చెట్లను కూడా నరిక నారు ఈ విషయం లో మేము కేసుపెట్టినా వెంకటాపూర్ స్టేషన్లో కేసు పెట్టినప్పటికీ వారు స్పందించలేదు అందుకే మాభూమి రక్షించుకోవడానికే ఫెన్సింగ్ కూలకొట్టడం జరిగినది అలాగే వాల్లు చెప్పినట్లు ఆరు ఎకరాలు కాదు మా భూమిలో పాతిన కంచెను తీసివేసే క్రమంలో సుమారు అరెకరం పంట నష్టం జరిగి ఉండొచ్చు కనుక రెవెన్యూ సర్వే డిపార్ట్మెంట్ వారు మరియు పోలీసు శాఖ వారు అల్లర్లు జరుగకుండా చూడాలంటే ఒక్కొక్కరి భూమి కాకుండా లింగాపూర్ హద్దు ల నుండి గట్టమ్మ వరకూ ఉమ్మడి సర్వే చేసి ఎవరిహద్దులు వారికి చూపించాలి లేదా వారసత్వం పేరుతోని దౌర్జన్యం చేసే వారి భూములకు సంబంధించిన పట్టాలైనా రద్దుచేయాలి, కానీ అధికారులు అందరూ ఆక్రమణ ధారులకే వత్తాసు పలుకుతున్నారు ఈ మతలబు ఏమిటో ,మాకు తెలియకుండా కౌలుకు తీసుకున్న వాల్లే చస్తాము అంటే కొనుగోలు చేసి సాగులో ఉన్న మేము భూములు వధులుకోవాల అందుకే అధికారులు ఆలోచన చేయాలని కోరుతున్నాము అని అన్నారు

# జ్యూస్ పాయింట్ తొలగించాలని కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ఏకు శంకర్

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ





**పరకాల, మార్చి 26:** ప్రధాన రహదారిపై అనుమతి లేకుండా రోడ్డుపై నిర్వహిస్తున్న జ్యూస్ పాయింట్ తక్షణమే తొలగించాలని కోరుతూ.. కార్యదర్శి మున్సిపల్ కమిషనర్ కు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఏకుశంకర్ వినతి పత్రం అందజేశారు. హుజరాబాద్ రోడ్ ప్రధాన రహదారిపై ఆనుకొని ఉన్న జ్యూస్ పాయింట్ యజమాని పలు మల్టీ వ్యాపార నిర్వహిస్తుం డడంతో.. ఆ దారి గుండా ప్రయాణించే వాహనదారులకు ఇతర షాపు యజమానులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అంతేకా కుండా వర్క్ బోర్డ్ షాప్ లీజ్ వేరే పై ఉండగా సబ్లీస్ తీసుకొని వాక్బోర్డ్ సంస్థకు రెంట్ కట్టడం వర్బోర్డు కమిటీని సైతం లెక్కచేయకుండా అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై రేకుల షెడ్డు నిర్మించుకొని, జ్యూస్ పాయింట్ పెట్టి రోడ్డును కూడా ఆక్రమించుకొని, మరొకరికి అద్దెకు టిఫిన్ సెంటర్ కి ఇచ్చి రోడ్డు మొత్తం బ్లాక్ చేశాడని, గత 30 ఏళ్లుగా జీవిస్తున్నటు వంటి ఆటో కార్మికుల పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ అడిగిన వారిని నీకు దిక్కున చోటు చెప్పుకోపో అంటూ నాన్న రకాలుగా వేధిస్తున్న జ్యూస్ పాయింట్ యజమానిపై ఆటో కార్మికుల సైతం పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసిన దేనిని లెక్కచేయకుండా నడిరోడ్డుపై దర్జాగా మల్టీ వ్యాపార కొనసాగిస్తున్న యజమాని అల్లావుద్దీన్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని, జ్యూస్ పాయింట్ ను తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కమిషనర్ ను కోరారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయిన సుడా చైర్మన్: కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, మార్చి 26:** ఢిల్లీలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసిన సుడా చైర్మన్,సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఇంకా బలోపేతం చేయడానికి జిల్లా కాంగ్రెస్ నగర కాంగ్రెస్ అధ్యక్షులతో ఢిల్లీలో భేటీ అయి పలు అంశాలపై చర్చించిన ఏఐసిసి ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్. ఇందులో భాగంగా ఢిల్లీలో నిజామాబాద్ డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,నిజామాబాద్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు తో కలిసి మీనాక్షి నటరాజన్ తో భేటీ అయిన సుడా చైర్మన్ కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

# ఉపవాస ప్రార్ధనలు ఫలించి సమాజానికి మంచి జరగాలి


- పవిత్ర రంజాన్ సందర్బంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**గంగాధర: మార్చి 26:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.గంగాధర మండల కేంద్రంలో జామా మజీద్ లో నారాయణపూర్ మాజీ సర్పంచ్ యం.డి నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.రవిశంకర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు.అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఉపవాస ప్రార్ధనలు ఫలించి సమాజానికి మంచి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు,మజీద్ కమిటీ పెద్దలు, మైనారిటీ సోదరులు,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

- ఆలరించిన అల్ఫోర్స్ సమగ్ర...
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..





**రామడుగు,మార్చి26:** రామడుగు మండలం గోపాల్ రావు పేట అల్ఫోర్స్ పాఠశాలలో సంగ్రామ్ పేరుతో వార్షికోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనిఆకాంక్షించారు. విద్యార్థులు తరగతి గదులలో తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.. అనంతరం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత చైర్మన్ ఊటుకూరి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య నేర్చుకోవడంలో ఉన్న గొప్పతనం వేరే దేనిలోనూదొరుకదని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన విద్యార్థులు చదువులో రాణిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థినివిద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు-వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక ప్రతిక్షణం ప్రజల పక్షం

గురువారం, 27 మార్చి 2025



# ట్రాఫిక్ సమస్యపై అధికారుల నిర్లక్ష్యం

- షాపు యజమానులే.. ఫుట్ పాత్ ఆక్రమణ.
- పార్కింగ్ స్థలాలు లేక వాహన దారుల ఇక్కట్లు..
- ప్రమాదం జరిగితేనే.. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తారా...?

**బయ్యారం, మార్చ్ 26:** బయ్యారం మండల కేంద్రంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తోందని వాహన దారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న డ్రైనేజీలు దాటుకొని ప్రధాన రహదారికి పక్కనే టోకు వ్యాపారులు, ఫుట్ పాత్ వ్యాపారులు నిత్యం వ్యాపారం చేస్తూ జీవనం వెళ్లదీస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు..వారి ముందర స్తలంలో ఫుట్ పాత్ వ్యాపారం చేసే వారికి రోజు వారి కిరాయిలకు ఇస్తు రోడ్డు మరింత ఇరుకుగా మారడం జరుగుతుంది.ఇల్లందు – మహబూబాబాద్ ప్రధాన రహదారి నేషనల్ హైవే గా ప్రకటించినా..వాహన దారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. బస్టాండ్ సెంటర్ వద్ద వాహనం తీసుకవచ్చి పార్కింగ్ చేద్దామన్నా..షాపుల, ఫుట్ పాత్ వ్యాపారాలు చేసే నిర్వాహకులు, వాహన దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం.బయ్యారం,జగ్గుతండ,కొత్త పేట పంచాయతీ అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించడం లేదనే పలువురు ఆరోపణలు చేస్తున్నాయి. రామాలయం సెంటర్ నుండి జగ్గుతండ




సంత రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టె ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లు, కూరగాయల వ్యాపారాలు చేసుకునే వారు, ఫ్రూట్స్ షాప్ వారు రోడ్డు పైనే తమ వ్యాపారాలు కొనసాగిస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. అధికారులు స్పందించి మెయిన్ రోడ్డు పై వ్యాపారాలు చేసే వారికీ వేరే దగ్గర స్థలం చూపించి బయ్యారం హైవే రోడ్డు పై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా యూనియన్ బ్యాంక్ సమీపంలో ద్విచక్ర వాహనాలు ఎక్కువగా ఉంచడంతో ట్రాఫిక్ సమస్య అధికమవుతోందని రోడ్డుకు అడ్డంగా పెట్టిన పలు ద్విచక్ర వాహనాల వల్ల వాహనదారులు,పాదాచరులకు ఇబ్బందిగా మారింది. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. మెయిన్ రోడ్డు పై దుకాణాల ముందర తోపుడు బండ్లు పెట్టించి వారి దగ్గర నెలకు 3 నుంచి 4 వేలు



కిరాయి వసూలు చేస్తూ షట్టర్ యజమానులు ఎక్కువగా ట్రాఫిక్ అంతరాయానికి కారణం అవుతున్నారు.షట్టర్ ముందు మెయిన్ రోడ్డు పై తోపుడు బండ్లు పెట్టె వారి దగ్గర కిరాయి వసూలు చేసి ట్రాఫిక్ కు గురి చేస్తున్నారని సమాచారం. దుకాణదారులపై కేసును నమోదు చెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు. మెయిన్ రోడ్డు కు ఇరువైపులా డ్రైనేజి దాటకుండా దుకాణ వ్యాపారాలు నిర్వహించవలసి ఉండగా అవేమి పట్టనట్లుగా రోడ్డే మాది అనే తంతుగా పలువురు వ్యవహరిస్తున్నారు. ఏదైనా రోడ్డు పై వెళ్లే వాహనం అదుపు తప్పి ప్రమాదంనకు గురి కాక ముందే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్తానిక జనం కోరుతున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు,పంజాయితీరాజ్, పోలీస్ అధికారులు దృష్టి సారించి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి
- వరంగల్ ప్రెస్ క్లబ్ లో లాంఛనంగా ఐజేయూ సభ్యత్వం ప్రారంభం
- మండలాల వారిగా సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్

**హనుమకొండ, మార్చి 26:** జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజ్జే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే మాత్రమే నని అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు,



ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజ్జే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారి, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజ్జే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్,పెండెం వేణు మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చి రెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, వరప్రసాద్, ఎంఏ. నయీం, గన్ను సంతోష్, పులికంటి రాజేందర్, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, ఖాదర్ పాషా, ఎం. రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్, బి. శ్రీహరి రాజు, కిరణ్ రెడ్డి, దామోదర్, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ బస్సులో ప్రయాణికులకు తప్పిన ప్రమాదం




- బుధవారం ఉదయం ప్రారంభించిన కొత్త బస్సు
- రూటు కొత్త, బస్సు కొత్త, డ్రైవర్ కొత్త.
- ప్రమాదాన్ని గ్రహించిన కండక్టర్( మేడం) డ్రైవర్ను హెచ్చరించినా ఫలితం శూన్యం

**తొర్రూరు ప్రతినిధి, మార్చి 26:** నూతనంగా వచ్చిన టీ జి ఎస్ ఆర్ టి సి కరెంట్ బస్సులు అనుకోకుండా ప్రమాదాలకు గురి అవుతున్నాయి. ముందుగానే ప్రయాణికులు ఈ బస్సులను ఎక్కాలంటే ఎక్కడ ఏం జరుగుతుందో అని జంకు తున్నారు. వివరాలలోనికి వెళితే వరంగల్ 2 డిపోకు చెందిన ఐదు బస్సులను బుధవారం కొత్త రూట్ వరంగల్ నుండి వేములవాడకు ప్రారంభించారని డ్రైవర్ తెలిపారు. హనుమకొండలో ప్రారంభించిన అనంతరం వరంగల్ బస్టాండ్ కు రావడం జరిగింది. అక్కడ నుండి తిరుగు ప్రయాణంలో వేములవాడకు వెళ్లాల్సి ఉంది. హనుమకొండ డిపో నుండి వరంగల్ బస్టాండ్ కు వస్తున్న క్రమంలో కొన్ని రకాల శబ్దాలు బ్రేక్ వేసిన ఒక పక్కకు లాగటం ఇలాంటి కొన్ని సంఘటనలను బస్సులోని కండక్టర్,డ్రైవర్ కు ఈ విషయం తెలిపినప్పటికీ కూడా డ్రైవర్ పట్టించుకోకుండా బస్సును ప్రారంభించాడు. డ్రైవర్ కూడా (ముస్లిం) బస్సు కు కొత్తవారు, రూట్ కు కొత్తవారే అని పేర్కొన్నారు. వరంగల్లోని కొందరు ప్రయాణికులు బస్సులో ఏవో




తేడాలు కనిపిస్తున్నాయని డిపోకు వెళ్లి ఒకసారి విషయాన్ని వెల్లడించాలని కోరారు. అయినప్పటికీ డ్రైవర్ అదేమీ పట్టనట్లుగా హనుమకొండ నుండి హుజురాబాద్ వరకు బస్సులు తీసుకురావడం జరిగింది. ప్రయాణంలో బస్సు ఒక పక్కకు ఒరిగిపోవడం ఏమైందో ప్రమాదం పొంచి ఉందని ప్రయాణికులు తెలిపిన కూడా హుజురాబాద్ నుండి డ్రైవర్ బస్సు ను కరీంనగర్ కుకదిలించారు. హుజురాబాద్ బస్టాండ్ లో డ్రైవర్ బస్సులు తీసే సమయంలో బస్సు కింద శబ్దం రావడంతో అక్కడే ఉన్న కార్గో సర్వీస్ కు చెందిన వ్యక్తి ప్రమాదాన్ని పసిగట్టి బస్సు ఆపి డ్రైవర్ కు వివరించారు. టీ జి ఎస్ ఆర్ టి సి పవర్ బస్ నెంబర్ టీ జీ 03టీ 1574. బస్సు డ్రైవర్ మాత్రం నాకు ఏమి సంబంధం లేదు అంటూ బస్సులో ప్రారంభిస్తూ ఉండగా ప్రయాణికులందరూ ఒక్కసారిగా బస్సు ముందుకు వెళ్లకుండా నిలిపివేశారు. అనంతరం బస్సు పరిశీలించగా కుడి భాగంలో ఉన్న బస్సు బ్రేక్ సిలిండర్ రాడు ఓడిపోయి కిందపడి ఉంది. డ్రైవర్ కొత్త వాడు కావడంతో బస్సులో ఏం జరుగుతుందనేది పసిగట్టలేకపోయారు అని అక్కడ ఉన్నవారు డ్రైవర్ పై మండిపడ్డారు. బస్సు డ్రైవర్ బస్ కండక్టర్ మేడం పై వాదనకు దిగాడు. బస్సులో మొత్తం 60 మంది ప్రయాణికులు ఉండగా వారందరినీ కండక్టర్ మేడం మూడు బస్సులలో కరీంనగర్ కు తరలించారు. వరంగల్ లోనే కండక్టర్ మాట విని ఉంటే ఇది జరిగేది కాదని ప్రయాణికుల పేర్కొన్నారు. అప్పటికే బస్సు ఒకపక్కకు ఒరిగిపోయి ఉంది. ఏదైనా రోడ్డు మధ్యలో ఇలాంటి సంఘటనలు జరిగి కరీంనగర్ రోడ్డులో మరమ్మతులు చేసే సమయంలో బస్సుకు ఏదైనా జరిగి ఉంటే ప్రయాణికులకు భారీ ఎత్తున ప్రమాదం జరిగి ఉండేదని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు శిక్షణ పొందిన డ్రైవర్లను నియమించాలని కోరారు. బస్సులోని కండక్టర్, హుజురాబాద్ కార్గో సర్వీస్ వ్యక్తి పెను ప్రమాదాన్ని తప్పించాలని వారిద్దరికీ ప్రయాణికులు మా ప్రాణాలు కాపాడినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బస్సు దృశ్యాలను మీరు గమనించండి.



# రైతు వారిది ప్రారంభించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి







**కరీంనగర్ రూరల్,మార్చి26:** సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలు చాలా ఆరోగ్యకరమైనవని మరియు పోషకాలిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి రైతు వారిది కేంద్రాన్ని నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవించాలని అనుకుంటున్నాడని మరియు ఆరోగ్యకరమైన వాతావరణ కల్పనకై కృషి చేస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు ేశ విదేశాల్లో సైతం ప్రజలందరూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కోరుకుంటున్నారని ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించాలంటే కాలుష్య నివారణ చేయాలని మరియు ఆరోగ్యకరమైన వాతావరణము కల్పించడానికి ఆరోగ్యకరమైన జీవితాన్ని కల్పించాలని కోరారు. ఈ జీవిత కల్పనకై సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పలు పంటలను వినియోగించాలని తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారునేటికీ మన భారతదేశంలో పలు గ్రామాలలో, పట్టణాలలో మరియు మహానగరాల సైతం సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలను వినియోగించడం చాలా మంచి పరిణామమని ఈ ప్రక్రియ అనేది దేశవ్యాప్తంగా కొనసాగించినట్లయితే రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన వారవతామని మరియు రైతాంగానికి చేయూతనిచ్చిన వారంతామని చెప్పారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం సేంద్రియ ఆహారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ సేంద్రియ ఆహారం పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు రాష్ట్ర మరి కేంద్ర స్థాయిలో ప్రత్యేక కమిషన్లు ఉన్నాయని వీటి ద్వారా సేంద్రీయ ఎరువుల ద్వారా పండించే పంటలకు రైతులు కల్పిస్తూ రైతుల్లో విశ్వాసం నింపుతున్నారని వారు చెప్పారు. దేశ విదేశాల్లో సైతం సేంద్రియ ఆహారానికి చాలా ఉత్సాహం చూపెడుతున్నారని, ఖరీదైనప్పటికీ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని వారు చెప్పారు. ప్రజలందరూ సేంద్రియ ఆహారాన్ని అలవాటుగా చేసుకోవాలని ముఖ్యంగా మిల్లెట్స్ చాలా క్రేజ్ ఉందని ఈ మిల్లెట్స్ ద్వారా చాలామందికి రోగ నిరోధక శక్తి పెంపొందించడమే కాకుండా మన ఆయుష్షును సైతం ప్రభావితం చేస్తున్నదని చెప్పారు. ప్రారంభోత్సవంలో కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి పరిశీలించి హర్షం వ్యక్తం చేస్తూ ప్రాచీన పద్ధతుల ద్వారా వస్తుందని తయారు చేయడం చాలా అశించ దగ్గ విషయమని మరియు నేటి తరానికి ఇవి ఆదర్శంగా నిలుస్తాయని వారు చెప్పారు భాగంగా.ప్రముఖ సామాజిక కార్యకర్త నాగి శేఖర్,శ్రేయోభిలాషులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామడుగు మార్చి 26:** రామడుగు మండలం లోని గోపాలరావుపేట బేడ బుడగ జంగం కులానికి చెందిన టేకు బీమ్ రాజ్ గత కొద్ది రోజుల నుండి జాండీస్ వచ్చి పూర్తిగా మంచానికే పరిమితం కాగా చికిత్స కోసం కూడా డబ్బులు లేని కుటుంబ దినస్థితిని చూసి తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీకి చెందిన హనుమాన్ సేవా ఫౌండేషన్ తరపున 5000 రూపాయలను బుధవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఫౌండేషన్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన భీమ్ రాజు ను ప్రభుత్వం ఆదుకోవాలని కులస్తులు కోరుతున్నారు.



తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# పెరుగుతున్న విద్యుత్ వినియోగం

**● మండుటెండలతో అధిక వాడకం ● విద్యుత్ అధికారుల అప్రమత్తం**

**అమరావతి,మార్చి26:** మంచినీటురు, విద్యుత్ సరఫరా విషయంలో సిఎం చంద్రబాబు కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అయితే ఇప్పటికే సమస్యలు ముంచుకొస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా సదరన్ డిస్కం పరిధిలోని ఎనిమిది జిల్లాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోంది. గతేడాది మార్చితో పోల్చుకుంటే ఈ ఏడాది మార్చిలో యూనిట్లు అధికంగా వినియోగించారు. సదరన్ డిస్కం పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. దీంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెంచారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే పనిలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగం పెరిగినందున గ్రామీణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచకపోతే సరఫరాలో ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అధికారులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఇంతగా వినియోగంలేదని విద్యుత్ శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుదుత్పత్తి, సరఫరా బాగానే ఉన్నా, ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యను తగినంతగా పెంచుకోకుంటే అవి తరచూ పేలిపోయే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రతకు రాష్ట్రం నిప్పులకొలిమిలా మారింది. ఉత్తరాది గాలులతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు వాతావరణం బాగా వేడెక్కింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర వేడి కొనసాగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బయటకు రావడాని కే భయపడుతున్నారు. కోస్తా, రాయలసీమల్లో కొన్నిచోట్ల 40 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో రెండుమూడు రోజులు ఎండ తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పొడి వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది. సూర్యుడు సెగలు కక్కుతుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కొద్దిరోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రత నిత్యం 38డిగ్రీలు దాటు తోంది. ఇప్పుడే ఇలా ఉంటే ఇక ఏప్రిల్,మే నెలల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ రోడ్లపై జనసంచారం కనిపించట్లేదు. భూగర్భజలాలు అడుగం టడం, భూతాపం పెరిగిపోవడంతో మంచినీటిసమస్య కూడా అధికం అవుతున్నది. బోర్లువేసి నీటిసమస్య కొంత తగ్గించాలని భావించినా ఎంత లోతుకు తవ్వినా నీళ్లు రాని పరిస్థితులు దాపురించాయి. వేసవి తాపంనుంచి ఉపశమనం పొందేందుకు ప్రభుత్వాలపరంగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. రాష్ట్రంలోని జలాశయాల్లో కూడా నీటివనరులు వేసవి తాపానికి ఆవిరి అవుతున్నాయి. మండుతున్న ఎండలు అటు శారీరక అస్వస్థతలు పెంచడంతో పాటు ప్రజల దాహార్తిని కూడా పెంచుతున్నాయి. ఉష్ణోగ్రత కు పక్షులు, పశువులు అసువులు బాస్తున్నాయి. ఉదయం పదిగంటలు దాటినప్పటినుంచీ రహదారులన్నీ నిర్మానుష్యం గా మారుతున్నాయి. ఉష్ణోగ్రత ప్రభావం, వడగాడ్పులు తీవ్రతరం కావడంతో రాష్ట్రంలో రేడియేషన్ ప్రభావం కూడా పెరుగుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# పర్యావరణ విధ్వంసం !

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళ్లు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు.



అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు.. తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుధ్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది. ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశు భ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశు భ్రత అన్నది అలవాటు కావాలి.



# ఉపాధి కూలీలకు అండ

**● పని క్షేత్రాల్లో రక్షణ చర్యలు**



**నిజామాబాద్,మార్చి26:** జిల్లాలో వేసవి నిబంధనలతో ఉపాధిహామీ పనులను చేపడుతున్నారు. పూర్తి రక్షణ చర్యలతో పనులకు హాజరయ్యేలా డీఆర్‌డీవో అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. మరోవైపు ఎండల ప్రభావం అధికంగా ఉండడంతో కూలీలు పనిచేసే ప్రాంతాల్లో వసతులు కల్పిస్తున్నారు. నీడతో పాటు మంచినీటి సదుపాయం కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామసభల్లో గుర్తించిన పనులను చేపడుతూ స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటిగుంటలు, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, కందకాలు, చెక్‌డ్యాం కాలువల్లో పూడికతీత పనులు ఊటకుంటలు, టేకు నర్సరీలు, కిచెన్ షెడ్‌లు, గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్టెలు, పండ్లతోటల పెంపకం, డంపిగ్‌యార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, నీటి నిల్వలకు సంబంధించిన పనులు, ప్రభుత్వ పాఠశాలలో వంటశాలల నిర్మాణాలను చేపడుతారు.కూలీల సంఖ్య ను మరింత పెంచేందుకు ఎంపీడీవోలు, ఉపాధిహామీ ఏపీవోలు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కూలీలకు పనిరోజులు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందుకోసం అధికారులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు గ్రామా ల్లో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తాయి. జూన్‌నాటికి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంలో కేంద్రం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు ఎంతగానో ఉపయోగపడుతోంది. వేసవిలో గ్రామాల్లోని పేదలు వ్యవసాయ కూలీలు పనులు లేకపోవడంతో ఎక్కువ మంది ఉపాధిహామీ పనులపై ఆధారపడుతున్నారు.

# త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం

**మండుటెండల్లో రాజకీయ నేతలకు పరీక్ష**

**హైదరాబాద్,మార్చి26:** త్వరలోనే స్థానిక ఎన్నికలంటూ ప్రచారం సాగుతోంది. అలాగే మంత్రివర్గ విస్తరణ కూడా జరుగనుందని ప్రచారం సాగుతోంది. అనేక హామీలను అమలు చేశామని చెప్పుకుంటున్న అధికార కాంగ్రెస్ స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు సమాయత్తం అవుతోంది. మొన్నటి ఫిబ్రవరిలో అని ఊరించారు. బిసి, ఎస్సీ రిజర్వేల షన్లపై హామీలను నెరవేర్చామని అంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలని చూస్తోంది. ఇప్పుడు రాజకీయ వాతావరణం తమకు అనుకూలంగా ఉందని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్న భావనలో బిఆర్ఎస్, బిజెపి నేతలు ఉన్నారు. అందుకే ఏప్రిల్, మేలో స్థానిక ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్దం చేస్తున్నాయి. మండుటెండలు తెలంగాణతో పాటు ఎపిలోనూ వివిధ పార్టీల కార్యకర్త లకు పరీక్ష పెట్టబోన్నాయి. అన్ని పార్టీలు కూడా ఆందోళనలకు సిద్దం అవుతున్నాయి. స్థానపిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో అందుకు అనుగుణంగా రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఇందుకోసం వివిధ కార్యక్రమాలను రూపొందించుకుంటున్నాయి. వచ్చే నెలలో బిఆర్ఎస్ వార్షికోత్సవం ఉంది. అలాగే కెటిఆర్ పాదయాత్రను ప్రకటించారు. కాంగ్రెస్ కూడా ప్రజల్లోకి వెళ్లాలని యోచిస్తోంది. ఎపిలో టిడిపి కూడా అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో పలు కార్యక్రమాలు చేయనుంది. ఈ క్రమంలో పార్టీల్లో ఉన్న కార్యకర్తలంతా ఎండల్లో పడి పోరాడాల్సి ఉంటుంది. ఎండలు ఆందోళనకరంగా పెరుగుతున్న దశలో పార్టీల కార్యక్రమాలుమరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి.





ప్రజలు ఇంటిపట్టున ఉండి దూరంగా ఉందా మనుకున్నా రాజకీయాల కారణంగా బయటకు రాక తప్పని పరిస్థితులు వస్తున్నాయి. వరుస ఆందోళనతో అధికార పార్టీతో పాటు అనేక పార్టీల కార్యకర్తలు నానాయాతన పడుతున్నారు. మార్చి ఎండలే కదా అని సర్దుకున్నా ఇప్పుడు మండుటెడల్లో ఆందోళనలకు దిగాల్సి వస్తోంది. ఎక్కడ వెనకబడి పోతామో అన్న భయంతో నేతలు కార్యకర్తలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. దీనికితోడు రేపటి రాజకీయ పోరాటాలకు ఇప్పటి నుంచే అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రూపొందిస్తున్నాయి. అన్ని పార్టీలు మళ్లీ పోటీకి సమాయత్త మవుతున్నాయి. స్థానిక గెలుపు గుర్రాలను బరిలో దించి పాగా వేసేందుకు వ్యూహారచన చేస్తున్నాయి. ఇప్పటి నుంచే పట్టుపెంచు కునేందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలు ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. ఆయా పార్టీల అధిష్ఠానాలు రాబోయే ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. మరోవైపు ఎండలతో కార్యకర్తలు వాపోతున్నారు. వేసవిని తలచుకుంటేనే భయం వేస్తోందని అంటున్నారు. మొత్తంగా రాజ కీయాపార్టీలు తమా ందోళనా కార్య క్రమాలతో ఎండలకు మించి పరీక్ష పెడుతున్నాయి. మళ్లీ పార్టీల హడావిడితో తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికల వేడి మొదలు కానుంది. సర్పంచ్ ఎన్నికలంటే జిల్లాల్లో రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వామపక్ష నేతలు కూడా మెల్లగా తమ గళాన్ని పెంచారు. ఒకేసారి అన్ని పార్టీలు రోడ్లపైకి వస్తుండడంతో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. అధికార పార్టీకి ధీటుగానే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బీజేపీలు సిద్ధమవుతు న్నాయి. రాష్ట్ర నేతలు, మంత్రులు కావాలనే కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. పోటీగా జిల్లాల్లో సమావేశాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రెండు పార్టీల నేతలు రైతులను మోసం చేసాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేసుకుంటున్నారు. మొత్తంగా అన్ని పార్టీల కార్యకర్తలు రానున్న ఎన్నికలు ఎండలను లెక్క చేయకుండా రోడ్డెక్కాల్సిన ఆగత్యం ఏర్పడింది.

# సన్ రైజర్స్‌తో మ్యాచ్‌లో అందుబాటులో అవేశ్

లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కు శుభవార్త. ఆ జట్టు స్టార్ పేసర్ అవేశ్ ఖాన్ తిరిగి జట్టులోకి చేరనున్నాడు. మోకాలి నొప్పితో బాధపడుతున్న అవేశ్.. తాజాగా బీసీసీఐ నిర్వహించిన ఫిట్ నెస్ టెస్టులో పాస్ అయినట్లు తెలుస్తోంది. దీంతో అతడిని ఐపీఎల్లో ఆడటానికి అనుమతి లభించింది. నికార్సైన బౌలర్లు లేక వెలవెలబోతున్న లక్నోకు తాజాగా అవేశ్ తిరిగి రావడం చాలా పెద్ద ప్లస్ పాయింట్. ఐపీఎల్లో ఆడిన విశేష అనుభవం అతని సొంతం. ఇక జాతీయ జట్టు తరపున గత నవంబర్ లో ను బరిలోకి దిగాడు. సౌతాఫ్రికా పర్యటనలో తను ఆడాడు. ఆ తర్వాత గాయంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలోనే రంజీ ట్రోఫీలో మధ్యప్రదేశ్ ఆడిన చివరి మ్యాచ్ కు కూడా తను దూరమయ్యాడు. కుడి మోకాలిలో గాయం తిరగ బెట్టడంతో తను క్రికెట్ కు కొంతకాలంగా దూరమయ్యాడు. ప్రస్తుతం తను తిరిగి రావడంతో లక్నో ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. మెగావేలంలో లక్నో పిక్ చేసిన చాలామంది ఆటగాళ్లు గాయాలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా బౌలర్లు దూరం కావడం పెద్ద మైనస్ పాయింట్ గా మారింది. స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ మోకాలి గాయంతో బాధ పడుతూ చాలాకాలంగా క్రికెట్ దూరమయ్యాడు. ఈక్రమంలోనే అతనికి కాలి బొటనవేలికి గాయం అయింది. మరో పేసర్ ఆకాశ్ దీప్ ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడ్డాడు. వెన్నునొప్పితో సతమతమవుతున్న అతడు, ఇంకా కోలుకోలేదు. మరో పేసర్ మోసిన్ ఖాన్ మోకాలి గాయంతో ఏకంగా ఐపీఎల్ కే దూరమయ్యాడు. అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ ని రీప్లేస్ మెంట్ గా టీమ్ యాజమాన్యం తీసుకుంది. ఇక ఐపీఎల్ ఈ సీజన్ లో లక్నో తొలి మ్యాచ్ లో ఓడిపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో వికెట్ తేడాతో పరాజయం పాలైంది. 209 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ, లక్కు కలిసి రాక ఓడిపోయింది. తమ జట్టులో సరిపడనన్ని బౌలింగ్ వనరులు లేకపోవడంతో ఓటమి చెందామని జట్టు సహాయక కోచ్ లాన్స్ క్లూజనర్ వ్యాఖ్యానించాడు. అవేశ్ రావడంతో జట్టు బౌలింగ్ లైనప్ కాస్త గాడిన పడుతుందని, రీప్లేస్ మెంట్ గా వచ్చిన శార్దూల్ ఆకట్టుకున్నాడని ప్రశంసించాడు. ఢిల్లీపై రెండు వికెట్లతో తను రాణించాడని పేర్కొన్నాడు. ఈనెల 27న సన్ రైజర్స్ హైదరాబాద్ తో హైదరాబాద్ లో లక్నో తలపడుంది. ఈ మ్యాచ్ లో అవేశ్ ఆడే చాన్స్ ఉంది. ఇక అవేశ్ ఎప్పుడు జట్టుతో చేరతాడో అనే దానిపై స్పష్టత లేదు. తొలి మ్యాచ్ లో సన్ బ్యాటింగ్ చూశామని వారిని అడ్డుకోవాలంటే, అటు బౌలర్లు మెరుగ్గా బౌలింగ్ చేయడంతోపాటు, ఇటు బ్యాటర్లు విశేషంగా రాణించాల్సి ఉంటుందని క్లూజనర్ తెలిపాడు. జట్టుకు ప్రధాన బౌలర్లు దూరమైనప్పటికీ, యువ ప్లేయర్లకు ఇది చక్కని అవకాశమని, తమను తాము నిరూపించుకునేందుకు వచ్చిన చాన్స్ ను ఉపయోగించుకోవాలని సూచించాడు.



# తొలి మ్యాచ్‌లో నిరాశ పర్చిన మ్యాక్స్ వెల్



కోట్లాది రూపాయలు పెట్టి కొన్న ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మ్యాక్స్ వెల్ తొలి మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ తరపున నిరాశ జనక ప్రదర్శన చేశాడు. గోల్డెన్ డక్ తో అభిమానులను ఉస్సూరు మనిపించాడు. గత సీజన్ లో ఘోరంగా విఫలమై రెప్యుటేషన్ కొల్పోయిన మ్యాక్సీ.. ఈ సీజన్ లో శుభారంభం చేస్తాడనుకుంటే ఫ్లాప్ షో కొనసాగించాడు. సాయి రవికిశోర్ బౌలింగ్ లో తను ఆడిన తొలి బంతినే రివర్స్ స్వీప్ కు ప్రయత్నించి, వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. నిజానికి రివ్యూ చేస్తే తను బతికి పోయేవాడే, కానీ శ్రేయస్ సూచన్ తో నేరుగా పెవిలియన్ వైపు వెళ్లిపోయాడు. దీంతో ఐపీఎల్లో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టోర్నీలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ప్లేయర్ గా నిలిచాడు. 130 ఇన్నింగ్స్ ఆడిన మ్యాడ్ మ్యాక్స్.. తాజాది కలిపి 19వ సారి డకౌట్ అయ్యాడు. దీంతో ఈ లిస్టులో అందరికంటే ముందు నిలిచాడు. భారత స్టార్ రోహిత్ శర్మ (234 ఇన్నింగ్స్ లో 18), దినేశ్ కార్తీక్ (253 ఇన్నింగ్స్ లో 18), పీయూష్ చావ్లా (92 ఇన్నింగ్స్ లో 16), సునీల్ నరైన్ (111 ఇన్నింగ్స్ లో 16) తర్వాతి స్థానాల్లో నిలిచారు. గతంతో విధ్వంసకరంగా ఆడుతాడని పదుల కోట్లలో తనను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీలు.. 2024 సీజన్ ఫ్లాఫ్ షోతో అంతగా తనపై ఆసక్తి చూపించలేదు. దీంతో పంజాబ్ 4.2 కోట్లతో మ్యాక్సీని సొంతం చేసుకుంది. గతంలో కూడా పంజాబ్ తరపున మ్యాక్సీ ఆడాడు. మంగళవారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య గుజరాత్ జెయింట్స్ పై పంజాబ్ కింగ్స్ 11 పరుగులతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ చివరి దశలో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగిన బౌలర్ విజయ్ కుమార్ వైశాక్ మ్యాచ్ ను పూర్తిగా టర్న్ చేశాడు. ఆఫ్ సైడ్ వైడ్ యార్కర్ ను టార్గెట్ చేసుకుని పదే పదే బంతులు విసురుతూ, గుజరాత్ బ్యాటర్లను అసహనానికి గురి చేశాడు. దీంతో పరుగుల రాక మందగించడంతో పంజాబ్ మ్యాచ్ లోకి వచ్చింది. తను వేసిన ఫస్ట్ రెండు ఓవర్లలో కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి సత్తా చాటాడు. దీంతో ఓడిపోతుందనుకున్న పంజాబ్ మ్యాచ్ ను గెలిచింది. టోర్నీలో చాలాకాలం నుంచి ఆడుతున్నప్పటికీ, సెంచరీ చేయలేదు. 17వ ఓవర్లోనే 90లోకి ప్రవేశించిన శ్రేయస్.. నిస్వార్థపూరిత బ్యాటింగ్ తో జట్టు గెలుపునకు కృషి చేశాడు. అతను కనుక సెంచరీ కోసం చూసి, కొన్ని బంతులు వేస్ట్ చేసినట్లయితే, పంజాబ్ 243 పరుగులు చేసి ఉండకపోయేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తన తొలి ఐపీఎల్ సెంచరీని జట్టు కోసం త్యాగం చేసి శ్రేయస్ ను పొగుడుతున్నారు. ఏదేమైనా శ్రేయస్ నిజమైన కెప్టెన్స్ ఇన్నింగ్స్ ఆడాడని ప్రశంసిస్తున్నారు. ఈ విజయంతో ఈ సీజన్ లో వరుసగా నమోదైన మూడు ఆతిథ్య జట్ల విజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పర్యాటక జట్టుగా గుజరాత్ లో ఆడిన పంజాబ్.. అక్కడ విజయం సాధించింది.

# జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధపడ్డా

**● స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్**

2025 ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కకపోవడంపై స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ తొలిసారి స్పందించాడు. జట్టులో చోటు దక్కలేదని తెలిసి ఎంతో బాధ పడినట్లు పేర్కొన్నాడు. అది జీర్ణించుకోవడం చాలా కష్టం అయ్యిందని తెలిపాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, మేనేజ్?మెంట్ జట్టుకు ఏది మంచిదో అదే ఆలోచిస్తారని అన్నాడు. మంగళవారం గుజరాత్?- పంజాబ్ మ్యాచ్?కు ముందు సిరాజ్ ఈ కామెంట్స్? చేశాడు. 'ఇంటర్నేషనల్ ప్లేయర్లు అన్ని ఐసీసీ టోర్నమెంట్?ల్లో ఆడాలని అనుకుంటారు. నేను కూడా అలానే అనుకుంటా. ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక కాలేదని తెలిశాక చాలా బాధపడ్డా. అది జీర్ణించుకోలేకపోయాను. కానీ, రోహిత్ భాయ్ జట్టుకు ఏది ఉత్తమమో అదే చేస్తాడు. అతడికి చాలా అనుభవం ఉంది. దుబాయ్ పిచ్?లపై పేసర్ల ప్రభావం తక్కువగా ఉంటుందని అతడికి తెలుసు. అందుకే కెప్టెన్?గా స్పిన్నర్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఏదైతే నేం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచాం. అది సంతోషం' అని సిరాజ్ అన్నాడు.



ఛాంపియన్స్ ట్రోఫీ-ఐపీఎల్ మధ్యలో బ్రేక్ తనకు ప్రాక్టీస్ చేసుకునేందుకు ఉపయోగపడిందని అన్నాడు. 'కొంతకాలంగా నేను బ్రేక్ లేకుండా క్రికెట్ ఆడుతున్నా. అయితే మ్యాచ్?ల్లో ఆడుతున్నప్పుడు మన తప్పులను తెలుసుకోలేము. అందుకే ఈ బ్రేక్?ను వాడుకున్నా. ఫిట్?నెస్?, ప్రాక్టీస్?పై దృష్టి పెట్టాను' అని పేర్కొన్నాడు. అయితే భారత్ తమ మ్యాచ్?లు ఆడే దుబాయ్? పిచ్?లు స్పిన్నర్లకు అనుకూలం అని మేనేజ్?మెంట్ భావించింది. అందుకే ఈ టోర్నీకి జట్టులో ఐదుగురు స్పిన్నర్లకు చోటు కల్పించింది. దీంతో సిరాజ్?ను పక్కనపెట్టాల్సి వచ్చిందని రోహత్ అప్పుడే క్లారిటీ ఇచ్చాడు. కాగా, 2023 వన్డే, 2024 టీ20 వరల్డ్?కప్? టోర్నీల్లో మాత్రం సిరాజ్?కు చోటు దక్కింది.

## రెండు చేతులతో బౌలింగ్ చేస్తున్న

# కమిందు మెండీస్

ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్?లో భారీ విజయంతో సన్ రైజర్స్ హైదరాబాద్ జోరు మీదుంది. అదే ఉత్సాహంతో మార్చి 27న ఉప్పల్ వేదికగా లఖ్?నవూతో జరగనున్న మ్యాచ్ కోసం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో సన్?రైజర్స్? ప్రాక్టీస్ కూడా షురూ చేసేసింది. రెండో మ్యాచ్?లోనూ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అయితే సన్?రైజర్స్ ప్లేయర్ల ప్రాక్టీస్ సెషన్?లో ఓ ఆల్?రౌండర్? స్పెషల్ టాలెంట్?తో ఆకట్టుకున్నాడు.సన్?రైజర్స్ ఆల్?రౌండర్ కమిందు మెండీస్ తన మల్టీటాలెంట్?తో స్పెషల్ అట్రాక్షన్?గా నిలిచాడు. సాధారణంగా కుడి చేతితో బౌలింగ్? చేసే కమిందు ప్రాక్టీస్? సెషన్?లో రెండు చేతులతోనూ స్పిన్ బౌలింగ్ చేస్తూ ఆకట్టుకున్నాడు. అతడు రెండు చేతులతో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను సన్?రైజర్స్? తమ అధికారక సోషల్ మీడియా అకౌంట్? ఎక్స్?లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్?గా మారింది. ఈ వీడియో చూసిన అభిమానులు 'కమిందు టాలెంట్ సూపర్', 'రెండో మ్యాచ్?లో ఛాన్స్ ఇవ్వండి' అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, శ్రీలంక ఆటగాడు కమిందు మెండిస్?ను గతేడాది జరిగిన మెగావేలంలో సన్?రైజర్స్? రూ. 75లక్షలకు దక్కించుకుంది. అతడికి ఇదే తొలి ఐపీఎల్ సీజన్. 26 ఏళ్ల కమిందు శ్రీలంక తరపున 23 టీ20ల్లో ప్రాతినిధ్యం వహించాడు. అందులో 381 పరుగులు, 2 వికెట్లు పడగొట్టాడు. ఇక లంక ప్రీమియర్ లీగ్?లో(ఎల్ పీఎల్) 39 మ్యాచ్‌ల్లో 782 రన్స్ బాదాడు. బ్యాటింగ్?లో ఐదు అర్థ సెంచరీ చేయగా, బౌలింగ్ లో 8 వికెట్లు తీశాడు.టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటి?గా బరిలో దిగిన సన్ రైజర్స్ మార్చి 23న రాజస్థాన్ రాయల్స్?తో తలపడింది. ఆ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు(286) చేసింది. ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగాడు. 47 బంతుల్లో 106 పరుగులు బాదాడు. ఓపెనర్ హెడ్ (67) రాణించాడు. నితీశ్ కుమార్ రెడ్డి (30), క్లాసెన్ (34) ఫర్వాలేదనిపించారు. 287 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 242 పరుగుల మాత్రమే చేయగలిగింది. 44 పరుగుల తేడాతో ఓడిపోయింది.




# ద్రవిడ్ లాగా గంభీర్ ఆ డబ్బును వెనక్కి ఇచ్చేస్తాడా?

**● సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు**

ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న భారత జట్టుకు బీసీసీఐ రూ.58 కోట్ల నగదు బహుమతిని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆటగాళ్లు, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు చెరో రూ.3 కోట్లు లభిస్తాయి. బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ప్రకారం.. అసిస్టెంట్ కోచ్‌లు, సహాయక సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.50 లక్షలు, బీసీసీఐ అధికారులకు రూ.25 లక్షలు అందుతాయి. అయితే టీ20 ప్రపంచకప్ 2024 గెలిచినప్పుడు అప్పటి ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ తన ప్రైజ్ మనీని వెనక్కి ఇచ్చి సహచరులకు సమంగా పంచాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన సునీల్ గవాస్కర్.. మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్ లాగా గౌతమ్ గంభీర్ తన సపోర్టు స్టాఫ్ కు పంచమని డబ్బులు తిరిగి వెనక్కి ఇచ్చేస్తాడా? అని ప్రశ్నించారు. 2024లో టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం ద్రవిడ్ తన మిగిలిన సహాయక సిబ్బందితో సమానమైన నగదు బహుమతిని తీసుకున్నాడు. అయితే గంభీర్ ఇంకా అలాంటి ప్రకటన చేయలేదు. "టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం టీమిండియాకు బీసీసీఐ నగదు బహుమతిని ప్రకటించింది. అప్పుడు భారత జట్టుకు ప్రధాన కోచ్ గా ఉన్న రాహుల్ ద్రవిడ్ కు ఇతర సిబ్బందితో పోలిస్తే భారీ రివార్డును ప్రకటించింది. కానీ ద్రవిడ్ ఆ మెత్తాన్ని వెనక్కి ఇచ్చేసి సహచరులకు సమానంగా పంచమన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా టీమిండియా నిలిచిన తర్వాత కూడా బీసీసీఐ రివార్డును ప్రకటించింది. నగదు బహుమతులను ప్రకటించి పక్షం రోజులు అయింది. ప్రస్తుత కోచ్ గౌతమ్ గంభీర్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ విషయంలో ద్రవిడ్ మంచి రోల్ మోడల్ కాదా?" అంటు సునీల్ గవాస్కర్ స్పోర్ట్ స్టార్ కోసం కాలంలో ఇలా రాసుకొచ్చారు.




ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నందుకు క్రికెటర్లకు బహుమతులు ఇచ్చినందుకు గవాస్కర్ బీసీసీఐని ప్రశంసించారు. " భారత ఆటగాళ్లు ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్న తర్వాత టీమిండియాకు, సహాయక సిబ్బంది, సెలక్షన్ కమిటీకి బీసీసీఐ రూ. 58 కోట్ల రూపాయల భారీ విరాళాన్ని ప్రకటించింది. గతేడాది జులైలో ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత జట్టు, సహాయక సిబ్బంది, సెలెక్టర్లకు రూ.125 కోట్లు ప్రకటించింది. ఆటగాళ్లు సాధించిన విజయాలను అభినందిస్తూ నజరానా ప్రకటించడం అభినందనీయం. ఉదారంగా బహుమతులు ఇవ్వడం అద్భుతం. విజేతల కోసం ఐసీసీ ప్రకటించిన ప్రైజ్ మనీని ఆటగాళ్లు ఉంచుకోవడానికి బీసీసీఐ అనుమతిస్తోంది. ఇలా చేయడం వల్ల ప్రతి ఒక్కరికీ భారీ మొత్తం లభిస్తోంది."అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నారు.

# డబ్బులుంటే క్రికెట్ మానేస్తా

**● గ్లెన్ ఫిలిప్స్ కీలక వ్యాఖ్యలు**

పక్షిలా గాల్లోకి ఎగురుతూ క్యాచ్‌లు పట్టడం.. పాదరసంలా కదులుతూ ఫీల్డింగ్ విన్యాసాలు చేయడం అంటే ప్రస్తుత క్రికెట్ లో గుర్తొచ్చే పేరు గ్లెన్ ఫిలిప్స్. అతడు డైవ్‌లు చేస్తూ క్యాచ్‌లు పట్టేస్తుంటే ప్రేక్షకులను మతి పోతుంటుంది. అయితే తాజాగా అతడు తాను క్రికెటర్ కాకపోయి ఉంటే ఏం అయ్యేవాడో వివరించాడు. ఇంకా క్రికెట్ లో రిటైర్మెంట్ అయ్యాక తానేం చేయాలనుకుంటున్నాడో తెలిపాడు. మైదానంలో ఫీల్డింగ్ చేసేటప్పుడు గాల్లోకి ఎగిరి ఎలా అయితే క్యాచులు పట్టడం ఎలా అయితే ఇష్టమో.. నిజజీవితంలోనూ గాల్లోకి ఎగరడమంటే బాగా ఇష్టమని చెప్పాడు ఫిలిప్స్. "గాల్లో ఎగరడం, ప్రయాణించడమంటే చాలా ఇష్టం. ఒకవేళ నేను క్రికెట్ ఆడకపోయి ఉంటే, అలానే ప్రపంచంలోని డబ్బంతా నా దగ్గర ఉంటే, నా జీవితంలో నేను పైలెట్ అయ్యేవాడిని. నా జీవితాన్ని కూడా పైలెట్ తోనే ముగించేవాడిని. నాకు గాల్లో ఉండటమంటే చాలా ఇష్టం." అని అన్నాడు. "పైలట్ గా ఉండటానికి సంబంధించిన విధానాలు, రేడియో కమ్యూనికేషన్స్ సహా అతడి చుట్టు ఉండే వాతావరణం అన్నీ బాగా ఇష్టపడతాను. ముఖ్యంగా విమానాన్ని హ్యాండిల్ చేయడాన్ని బాగా ఆస్వాదిస్తాను. నిజంగా నాకు తెలీదు మరి అది అంటే అంత ఎందుకు ఇష్టమో. నేనే కాదు విమానాన్ని ప్రేమించే వారు ఎవరైనా సరైన కారణం చెప్పలేరు. అయినా విమానంలో ప్రయాణించడం, ఎగరడం అనేది మనుషులు ఎప్పటి నుంచో కోరుకున్న అనుభూతే. కాబట్టి, నేను కూడా దానిని అతీతుడిని ఏమీ కాదని భావిస్తున్నాను. " అని వెల్లడించాడు. తాను క్రికెట్ లో రిటైర్మెంట్ అయ్యే సమయానికి కావాల్సినంత డబ్బు సంపాదించలేకపోతే, పైలెట్ గా మారుతానని చెప్పాడు ఫిలిప్స్. "క్రికెట్ తర్వాత నేను ఏదైనా నచ్చిన పని చేస్తూ ఆనందంగా గడపాలనే కోరిక ఉంది. అందులో పైలెట్ కూడా ఒకటి. అసలు క్రికెట్ తర్వాత కూడా ఏదైనా పని చేయాల్సి వస్తే అది పైలెట్ గా మాత్రమే చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తాను. లేదంటే ఏ పనిపై పై ఆధారపడకుండా పర్వత ప్రాంతాల్లో సమయం గడపగలిగితే అది నాకు అందమైన జీవనం అవుతుంది." అని పేర్కొన్నాడు. ఇకపోతే గాల్లోకి ఎగిరి క్యాచులు పట్టడం తనకు సహజంగా వచ్చిన ప్రతిభ అని చెప్పాడు ఫిలిప్స్. అలానే తాను సాధన చేస్తూ శ్రమిస్తానని కూడా చెప్పాడు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# మోహన్‌లాల్ పూజలపై ముస్లింలు ఆగ్రహం

ఇద్దరు దక్షిణాది సూపర్‌స్టార్లే. చాలామంది వాళ్లిద్దరు ఇండస్ట్రీలో ప్రత్యర్థులని పొరపడుతారు.. కాని ఇద్దరు ఆప్తమిత్రులు మమ్మూటి , మోహన్‌లాల్ ఫ్రెండ్‌షిప్ విషయంలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. అనారోగ్యంతో బాధపడుతున్న మమ్ముట్టి తొందరగా కోలుకోవాలని శబరిమల అయ్యప్ప ఆలయంలో మోహన్‌లాల్ పూజలు చేయడంపై వివాదం రాజుకుంది. శబరిమలలో మోహన్‌లాల్ పూజలు చేసిన వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆయనపై ముస్లిం సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మమ్మూటి ముస్లిం.. ఆయన అసలు పేరు మహ్మద్ కుట్టి.. అలాంటప్పుడు ఆయన వేగంగా కోలుకోవాలని అల్లానే ప్రార్థించాలి .. కాని అయ్యప్పస్వామిని ఎలా మోహన్‌లాల్ వేడుకుంటారని కొన్ని ముస్లిం సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. శబరిమలలో మోహన్‌లాల్ ఆయన కోసం ప్రత్యేక పూజలు చేయడాన్ని తప్పుపడుతున్నాయి. వాస్తవానికి చాలామంది అభిమానులు మోహన్‌లాల్ తీరును ప్రశంసించారు. కాని కొంతమంది ఇస్లామిక్ పద్ధతులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే తనపై





విమర్శలు చేస్తున్న వాళ్ల తీరుపై మండిపడ్డారు మోహన్‌లాల్. మమ్ముట్టి తనకు ఆప్తమిత్రుడని , అలాంటప్పుడు ఆయన ఆరోగ్యం కోసం పూజలు చేస్తే ఎలా తప్పు అవుతుందని ప్రశ్నించారు. మమ్ముట్టి అనారోగ్యం నుంచి వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు.. మమ్ముట్టి ఆరోగ్యంపై గత కొంతకాలంగా సంచలన వార్తలు వెలుగు లోకి వస్తున్నాయి. మమ్ముట్టి క్యాన్సర్‌తో బాధపడుతున్నారని పుకార్లు షికార్లు చేశాయి. అయితే ఈ వార్తలు అవాస్తవమని వివరణ ఇచ్చారు మమ్ముట్టి.. ప్రస్తుతం తాను రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్నట్టు స్టేట్‌మెంట్ ఇచ్చారు.




# ఒక్క ఏడాదిలో భాగ్యశ్రీ బోర్సే మూడు సినిమాలు

మాస్ మాహారాజా రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయ్యింది. కానీ ఈ బ్యూటీ మాత్రం స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. తెలుగులో చేసిన ఒక్క సినిమా నిరాశపరిచింది కానీ... ఈ అమ్మడు స్పీడ్ మాత్రం మాములుగా లేదు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ చూస్తుండగానే స్టార్ బ్యూటీలను వెనక్కు నెట్టేస్తోంది. ప్రస్తుతం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అవుతోంది ఈ బ్యూటీ. ఫస్ట్ సినిమాతోనే యాక్టింగ్, గ్లామర్ పరంగా మంచి మార్కులే కొట్టేసిన ఈ వయ్యారి.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ సరసన కాంత సినిమాలో నటిస్తుంది. అలాగే విజయ్ దేవరకొండ జోడిగా కింగ్ డమ్ మూవీ చేస్తుంది. ఇవే కాకుండా తెలుగులో మరిన్ని ఆఫర్స్ కొట్టేసింది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో కలిసి కొత్త ప్రాజెక్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ఏడాదిలోనే ఏకంగా మూడు సినిమాలో అడియన్స్ ముందుకు రానుంది ఈ వ్యయారి. కింగ్ డమ్ సినిమాలో మేలో రిలీజ్ కానుంది. రామ్ పోతినేనితో చేస్తోన్న సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే నటిస్తోన్న కాంత మూవీ ఈ ఏడాది చివర్లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిలోనే మూడు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనుంది.




# ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాలిందే..!

యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కవే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కి అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కి బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# ఓటీటీలో దుమ్మురేపుతున్న గేమ్‌ఛేంజర్


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌ను అందుకుంది. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ సినిమా కావడంతో మెగా అభిమానులు భారీ నమ్మకం పెట్టుకున్నారు. అయితే శంకర్ అదే పాత స్టోరీతో ప్రేక్షకుల ముందు రావడంతో భారీ నష్టాన్ని చవి చూసింది. రూ.450 కోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా రాగా దాదాపు రూ.150 కోట్ల నష్టం వచ్చినట్లు సమాచారం. అయితే ఈ సినిమా ప్రస్తుతం ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తెలుగుతో పాటు తమిళ, కన్నడ భాషల్లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ మూవీ హిందీ వెర్షన్‌ని జీ5 ఓటీటీ వేదిక మార్చి 07న విడుదల చేసింది. హిందీ వెర్షన్ ఓటీటీలోకి వచ్చిన తొలిరోజు నుంచే ఈ సినిమా టాప్ టెన్‌లో దూసుకుపోతుంది. ఈ చిత్రం హిందీలో 250 మిలియన్ మినిట్స్‌కు పైగా వ్యూస్ సాధించినట్లు జీ5 ఎక్స్ వేదికగా పంచుకుంది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రామ్‌నందన్ (రామ్‌చరణ్) విశాఖ కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకుంటాడు. ఇదే సమయంలో అభ్యుదయ పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి సత్యమూర్తి (శ్రీకాంత్) పదవీకాలం మరో ఏడాదిలో ముగుస్తుంది. సత్యమూర్తి కొడుకు బొబ్బిలి మోపిదేవి (ఎస్.జె. సూర్య) ముఖ్యమంత్రి కుర్చీపై కన్నేస్తాడు. తండ్రిని అడ్డుతొలగించి పదవి కోసం ఓ పన్నాగం పన్నుతాడు. సరిగ్గా ఇదే సమయంలో రామ్‌నందన్‌కు సంబంధించిన ఓ రహస్యం బయట పడుతుంది. ఏమిటా రహస్యం..? రామ్‌నందన్‌కు సత్య మూర్తికి వున్న అనుబంధం ఏమిటి..? ఈ కథలో అప్పన్న (రామ్‌చరణ్) ఎవరు? ముఖ్యమంత్రి కుర్చీ కోసం మోపిదేవి చేసి న కుట్రలని రామ్‌నందన్ ఎలా తిప్పికొట్టాడు? ఇవన్నీ తెరపై చూడాలి.



# ప్రస్తుతం ఆమె కోటుకుంటున్నారు

**● భార్య హెల్త్‌పై అప్‌డేట్ చెప్పిన సోనూసూద్**

బాలీవుడ్ స్టార్ నటుడు, రియల్ హీరో సోనూ సూద్ భార్య సోనాలి సూద్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగ్‌పూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో తన భార్య సోనాలిసూద్ ఆరోగ్యంపై సోనూసూద్ తాజాగా స్పందించారు. ఈ మేరకు హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన తన భార్య, మరో ఇద్దరు కుటుంబ సభ్యులు కోలుకుంటున్నట్లు చెప్పారు. వాళ్లు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా సోనూసూద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. కాగా, సోనాలి సూద్ తన సోదరి, సోదరి కుమారుడితో కలిసి సోమవారం రాత్రి కారులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో ముంబై నాగ్‌పూర్ సమృద్ధి హైవేపై వీరి కారు ట్రక్కును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సోనాలి, ఆమె సోదరి కుమారుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆమె సోదరి మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సోనాలి, ఆమె సోదరి కుమారుడు ప్రస్తుతం నాగ్‌పూర్‌లోని మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో వారి కారు పూర్తిగా దెబ్బతిన్నది.



# జపాన్‌లో దేవర సెలబ్రేషన్స్‌లో ఎన్టీఆర్ సందడి

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 గతేడాది సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఇదే సినిమాను జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఎన్టీఆర్ గత చిత్రాలకు జపాన్‌లో మంచి క్రేజ్ ఉందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అక్కడ విడుదలైన బాద్‌షాతో పాటు ఆర్‌ఆర్‌ఆర్ చిత్రాలు మంచి కలెక్షన్లు సాధించాయి. ఈ నేపథ్యంలోనే దేవర సినిమాను జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు మేకర్స్. జపాన్‌కి వెళ్లిన ఎన్టీఆర్ దర్శకుడు కొరటాల శివ.. జపాన్ అభిమానులను కలవడంతో పాటు అక్కడి స్థానిక మీడియాలలో దేవర ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు. అయితే జపాన్ ప్రజల ప్రేమకు ఫిదా అయిన తారక్ తాజాగా వారితో ఉన్న ఒక వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. మీ ప్రేమతో నా మనసు నిండిపోయింది. జపనీస్ ప్రేక్షకులు మార్చి 28 నుండి సినిమా హాళ్లలో "దేవర"ని అనుభవించడానికి నేను వేచి ఉండలేను అంటూ రాసుకోచ్చాడు.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656